

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శుక్రవారం10 ఫిబ్రవరి 2023

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీరాములు మృతి

లినవతెలంగాణ- సూర్యాపేట రూరల్

సూర్యాపేట మండల పరిధిలోని ఎల్కారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతలపాటి శ్రీరాములు అనారోగ్యం కారణంగా మృతి చెందారు.గురువారం ఆయన భౌతికయాన్ని జెడ్పీటీసీ జీడీ బిక్షం,గ్రామ సర్పంచ్ చింతలపాటి మౌనిక మధు సందర్శించి పూలదండ వేసి, నివాళులర్పించారు.అదేవిధంగా ఇమాంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కుంభం రాములు మృతిచెందగా జీడి బిక్షం,ఇమాంపేట సర్పంచ్ పాముల ఉపేందర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్కారం మాజీ ఎంపీటీసీ నరసయ్య,బొర్రా దయాకర్, శ్రావణి,చింతలపాటి పెద్ద శ్రీరాములు,పల్స నరసయ్య,వార్డ్ మెంబర్ రజిని,ఇమాంపేట ఎంపీటీసీ కిరణ్,ఉప సర్పంచ్ సుజాత వెంకన్న,గ్రామ శాఖ అధ్యక్షులు సుదర్శన్,జిల్లా నాయకులు అంజయ్య,వాస్ దేవా రెడ్డి,మండల రైతు కార్యదర్శి పుల్లారెడ్డి పాల్గొన్నారు.

సీసీఎస్ కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్

సీసీఎస్ కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరు రాజయ్య సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చక వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం పత్తి రైతుల కోసం సీసీఎస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ నిరసన తెలిపారు. పత్తి క్వింటాలకు కనీస మద్దతు ధర 15 వేల రూపాయలు చెల్లించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గొట్టిపాముల రాజు, తెడ్డు ఆంజనేయులు, బొడ్డు ఆంజనేయులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యానికి రోగం..



ప్రభుత్వ దావఖానలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో వైద్యం అందడంలేదు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా ప్రజలకు రకరకాల వ్యాధులబారిన పడుతున్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే ప్రభుత్వ దవఖానాలకు సుస్తీ వచ్చింది. ప్రధానంగా ఆసుపత్రులలో వైద్యుల కొరత వేధిస్తుంది. డాక్టర్లను గతంలో ప్రభుత్వం నియమించగా ప్రస్తుతం కాంట్రాక్టు పద్ధతిలో నియమిస్తున్నారు. ఎక్కువ మంది కాంట్రాక్ట్ పద్ధతిన పని చేయడం వల్ల ప్రభుత్వం ఇచ్చే జీతాలు సరిపోక ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసేందుకు వైద్యులు ముందుకు రావడం లేదు. దీంతో ఆస్పత్రుల్లో వైద్యులు లేక సేవలు నిలిచిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సైతం ఇదే పరిస్థితి నెలకొనడంతో పేదలు, మధ్యతరగతి కుటుంబాలు వైద్య సేవలు పొందేందుకు ప్రయివేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం ఎన్ని సౌకర్యాలు కల్పించినా సిబ్బంది నిర్లక్ష్యం.. అధికారుల పర్యవేక్షణ లోపం.... డాక్టర్ల కొరత వెరసి ప్రభుత్వ దవాఖానాలకు వెళ్లేందుకు ప్రజలు జంకుతున్నారు. ప్రాంతీయ ఆసుపత్రులు ప్రాథమిక చికిత్స మాత్రమే అందిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఆసుపత్రికి తీసుకువస్తే ఫస్ట్ ఎయిడ్ చేసి ప్రయివేటు ఆస్పత్రులకు తరలిస్తున్నారు. వ్యాధి తీవ్రంగా ఉన్న వారు ఆసుపత్రికి వస్తే పరిస్థితి విషమంగా ఉందని తమ వద్ద పరికరాలు సక్రమంగా లేవని ప్రయివేటు ఆసుపత్రికి వెళ్లాలంటూ సూచనలు ఇస్తున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించకుండానే రిఫర్ చేస్తూ చేతులు దులుపుకుంటుని ఆరోపణలు వస్తున్నాయి.

- ఆరోగ్యానికి సుస్తీ..!!
- వేధిస్తున్న డాక్టర్లు, సిబ్బంది కొరత
- సేవల పట్ల ప్రజల్లో అపనమ్మకం
- ఫస్ట్ ఎయిడ్ సెంటర్లుగా ఏరియా ఆసుపత్రులు
- మెరుగైన సేవలు అందించని ఆరోగ్య కేంద్రాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

జిల్లాలోని మిర్యాలగూడ సూర్యాపేట భువనగిరి, దేవరకొండ, కోదాడ, హుజూర్‌గర్, నాగార్జునసాగర్ ఆసుపత్రులలో ఇదే పరిస్థితి నెలకొంది. జిల్లా ఆస్పత్రిలో కూడా మెరుగైన వైద్య సేవలు అందే పరిస్థితి లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రాథమికంగా పరీక్షలు చేసి మందు గోలీలిచ్చి పంపిస్తున్నారు. కాస్త జబ్బు తీవ్రంగా ఉన్న వెంటనే ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు. కానీ డాక్టర్లు, సిబ్బంది కొరత లేదని వైద్య సేవలు మెరుగుగా అందిస్తున్నామని వైద్యాధికారులు తెలుపుతున్నారు.

నల్గొండ జిల్లాలో 34 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 257 ఆరోగ్య ఉప కేంద్రాలు, 02 సి.హెచ్.సి లు 105 పట్టణ ఆరోగ్య కేంద్రాలు ,3 ఏరియా హాస్పిటల్స్, 1 జిల్లా కేంద్ర ఆసుపత్రి, ఉన్నాయి. డాక్టర్లు నర్సుల కొరతలేదు. నల్లగొండ, దేవరకొండ, మిర్యాలగూడ, ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ కొరత ఉంది. మిర్యాలగూడ లో రేడియాజిస్ట్ డాక్టర్ కూడా లేడు. 36 మంది సిస్టర్స్ ఉండాల్సి ఉండగా 24 మంది మాత్రమే ఉన్నారు. సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తున్నది. సూర్యాపేట జిల్లాలో మొత్తం 23 పీహెచ్‌సీ కేంద్రాలున్నాయి.అదేవిధంగా 4 అర్బన్ హెల్త్ సెంటర్లు ఉన్నాయి. ప్రధానంగా జిల్లాలో ఎనిమిది మంది డాక్టర్ల కొరత ఉన్నది. కొన్ని నెలల నుండి 8 డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిల్లాలో గల 23 పీహెచ్‌సీ లు, 4 అర్బన్ హెల్త్ సెంటర్లలో ల్యాబ్ సెంటర్లు ఉన్నాయి. కాగా 4 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిల్లాలో 24 గంటలు 9పీహెచ్‌సీలు పనిచేస్తున్నాయి. జిల్లాలో 2 స్టాఫ్ నర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి, చౌటుప్పల్ రెండు డివిజన్లు ఉన్నాయి. భువనగిరిలో 15 పీహెచ్‌సీలు ఉన్నాయి. చౌటుప్పల్లో తొమ్మిది పీహెచ్‌సీలు మొత్తం 24 పీహెచ్‌సిల తో పాటు, వైద్య విధానం పరిషత్ కింద ఒక జిల్లా కేంద్ర వైద్యశాల, కమ్యూనిటీ హెల్త్ మూడు వైద్యశాలలు ఉన్నాయి.

పీహెచ్‌సీల్లో పరిస్థితి..

చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో 15 మంది డాక్టర్లు ఉండాలి. కానీ ముగ్గురు డాక్టర్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ముగ్గురు డిప్యూటేషన్‌పై వెళ్లారు. 12 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నర్సులు సరిపడా ఉన్నారు. ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల ఒక వార్డు మొత్తం డయాలసిస్ కేంద్రానికి కేటాయించారు. ఒక్క వార్డు మాత్రమే గర్భిణీ స్త్రీలకు ఉంది. ఆసుపత్రిలో స్థలం లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు. టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇద్దరు కాంట్రాక్టు టెక్నీషియన్లు ఉన్నారు. ప్రస్తుతం ఉన్న ముగ్గురు డాక్టర్లపైనే పని ఒత్తిడి ఉంటుంది. ముగ్గురు డాక్టర్లలో ఎవరైనా సెలవు పెడితే రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు.పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత అనే కుంటిసాకుతో సమయపాలన పాటించకపోవడం, తమకు నచ్చినప్పుడు కేంద్రానికి రావడం, వచ్చినా సరిగా పట్టించుకోవడంలేదని ఆరోపణలు వస్తున్నాయి. మర్రిగూడ పీహెచ్‌సీసెంటర్‌లో వైద్యుల కొరత ఉన్నది. దామరచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటల వైద్య శాల గా ప్రమోట్ చేసినప్పటికీ అందుకు తగ్గట్లు గా సిబ్బందిని ప్రభుత్వం కేటాయించలేదు. దీంతో సిబ్బంది పై అదనపు భారం పడుతుంది. చిలుకూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నది ప్రస్తుతం డాక్టర్ లేక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . హుజూర్ నగర్ రురల్ పరిధిలో 12గ్రామ పంచాయతీలకు గాను ఒక ప్రైమరీ హెల్త్ సెంటర్ మాత్రమే ఉంది. అందులో ఒక సీహెచ్‌ఓ పోస్ట్, రెండు ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నేరేడుచర్ల పట్టణంలో, రెండవది పెంచికల్ దిన్న గ్రామంలో పీహెచ్‌సీలు ఉన్నాయి. రోగులకు తాగునీరు తెందుబాటులో లేదు. గరిడేపల్లి మండల పరిధిలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఒకటి గరిడేపల్లి మండల కేంద్రంలోని , రెండవది కల్మల్ చెరువు గ్రామంలో ఉన్నవి. రెండు పీహెచ్సీలలో రెండు ఏఎన్ఎం పోస్టులు ఖాళీ ఉన్నాయి. పేషెంట్లకు తాగునీరు రెండు పీహెచ్‌సీలో అందుబాటులో లేదు.

డాక్టర్ల సిబ్బంది కొరత లేదు : డీఎంహెచ్‌ఓ కొండలరావు



జిల్లాలో డాక్టర్ల, సిబ్బంది కొరత లేదు. కొన్ని ఏరియా ఆసుపత్రిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొంత మంది సిబ్బంది కొరతగా ఉంది. వాటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఏరియా ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స మాత్రమే అందించడం విషయం మా దృష్టికి రాలేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వీధుల పట్ల డాక్టర్లు సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.



పెట్రోల్ బాటిల్‌తో రైతు దంపతుల నిరసన

- తన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఆరోపణ

నవ తెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్-

తన భూమిని మరొకరికి రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఆరోపిస్తూ రైతు దంపతులు పెట్రోల్ బాటిల్ తో నిరసన వ్యక్తం చేసిన సంఘటన యాదగిరిగుట్ట తహశీల్దార్ కార్యాలయం వద్ద చోటుచేసుకుంది. బాధితులు మేకల బిక్షపతి తెలిపిన వివరాల ప్రకారం.. దాతర్ పల్లి రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్లు 86, 87 ల లో తాను ఎకరం 31 గుంటల భూమి కలిగి ఉన్నానని కొంతమంది అక్రమంగా అందులో నుండి ఎకరం 9 గుంటల భూమిని తమకు తెలియకుండా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని పేర్కొన్నారు. తాను గత 20 సంవత్సరాల నుండి కబ్జాలో ఉన్న గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు పని కట్టుకొని తనపై కక్షతో కోర్టు కేసు ద్వారా అక్రమ పట్టా చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తమకు భూమి ఆధారమని ఆ భూమిని కోల్పోతే ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు పై విషయం వివరణ కోరగా రెవెన్యూ సిబంది కోర్టు తీర్పు మేరకు తాము నడుచుకున్నామని తెలిపారు.

విద్యార్థులు స్నేహభావంతో మెలగాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

విద్యార్థులంతా స్నేహభావంతో మెలగాలని ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం పాఠశాలలో వీసీపీసీ కమిటీ ఆధ్వర్యంలో స్నేహిత కార్యక్రమం కింద అవగాహనా కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. విద్యార్థులందరూ కూడా స్నేహ భావంతో మెదలాలని, బాల్యవివాహాలు ఎవ్వరు చేయవద్దని, అమ్మాయిలపైనా జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాలని వారు అన్నారు. ఎఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వాతి , గ్రామా పోలీస్ అధికారి జనార్ధన్, వైద్యాధికారి యామిని, సూపెర్వైసార్ అరుణ, అంగన్వాడి టీచర్స్ శ్రీరామ్ జానకి, కుంచం సువర్ణ, ఏ ఎన్ ఎం కస్తూరి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దశరథ రెడ్డి, బాబురావు, గునుగుంట్ల శ్రీనివాస్, ఎదునూరి మల్లేశం, పిట్టల శ్రీశైలం, విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు..



క్రీడలపై విద్యార్థులు ఆసక్తి చూపించాలి

నవతెలంగాణ - భువనగిరి



క్రీడలపైన విద్యార్థులు ఆసక్తిని చూపాలని అప్పుడే విజయం లబిస్తుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ దిపక్ తివారి అన్నారు. అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కె. ధనంజనేయులు షూటింగ్ బాల్ క్రీడాపోటీలో గెలుపొందిన వారిని గురువారం తన చాంబర్‌లో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపొందిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోత్కూర్ యాదయ్య జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ పి.నాగయ్య మహాత్మా జ్యోతిరావు పూలే స్కూల్ ప్రిన్సిపల్ జి.యెల్లయ్య పిడి బొడ్డుపల్లి సునీత, మురళి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌లో ఆత్మకూర్ఎస్ విద్యార్థిని అనూష

నవతెలంగాణ -ఆత్మకూరుఎస్



జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ 600 ట్రాతెలేన్ మీటర్ల పరుగు పందెంలో మండలానికి చెందిన మేడి అనూష ఎంపికయ్యారు.సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండల కేంద్రానికి చెందిన మేడి నాగయ్య కుమార్తె అనూష హైదరాబాద్ స్పోర్ట్స్ స్కూల్ లో 9వ తరగతి చదువుతుంది. జిల్లా, రాష్ట్ర స్థాయి పరుగు పందెంలో విజయం సాధించి జాతీయ స్థాయి లో ఎంపికైన అనూష ఈ నెల 10,11తేదీలలో బీహార్ రాష్ట్రం పాట్నా లో జాతీయస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్లో ఆడనుంది. అండర్ 14 బాలికల అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో 600 మీటర్ల ట్రాతెలేన్ పరుగు పందెంలో అనుష పాల్గొననున్నారు.సాధారణ దళిత కుటుంబం మారు మూల గ్రామం నుండి జాతీయ స్థాయి లో అనూష ఎంపిక పట్ల పలువురు అభినదించారు.

నేరేడుచర్లలో చోరీ

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో మధ్యాహ్నసమయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పాత శ్రీనివాస థియేటర్ వెనక బజారులోమిఠాయి వ్యాపారం నిర్వహిస్తున్న రేపాల జనార్ధన్ ఇంటిలో ఎవరూ లేని సమయంలో దొంగలు పడ్డారు.25,000 నగదు, సుమారు మూడు తులాల బంగారం, జతపట్టా గొలుసులు గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు తెలిపారు. జిల్లా కేంద్రం నుండి క్లూస్ టీం రంగం దిగి వివరాలు సేకరిస్తున్నార నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. .



కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక 38,40 వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్య తెలంగాణే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని పేర్కొన్నారు.కంటి చూపు ఉంటేనే మన జీవితం ముందుకెళ్తుందని తెలిపారు. అంధత్వంలేని తెలంగాణ కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ తాహేర్ పాష, గండూరి రాధిక రమేష్, మెడికల్ ఆఫీసర్లు, పీఎంవోలు, డీఈవోలు, ఏఎన్ఎంలు, టీఎంసీలు, మున్సిపాలిటీ అధికారులు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు ప్రణాళికలతో జాతర విజయవంతం

నవతెలంగాణ- చివ్వేంల

ఐదు రోజులుగా జరుగుతున్న శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర ఐదవ రోజు గురువారం ముగిసింది. చివరి రోజు కూడా భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు. సాయంత్రం వరకు భక్తులు రాగా అనంతరం జన ప్రవాహం కొనసాగింది. ఆలయానికి అలంకరించిన మకర తోరణాన్ని అర్ధరాత్రి బేరి చప్పుళ్ల మధ్య సూర్యాపేటలోని గొల్ల బజారుకు తరలించి బలి పూజ నిర్వహించారు. చివరి రోజు కూడా పలువురు ప్రముఖులు స్వామి వారిని దర్శించుకున్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సలహాలు సూచనలతో జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం అవుతూ ముందస్తు ప్రణాళికలను రూపొందించి జాతరను విజయవంతం చేశారు. జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షిస్తూ సహాయక చర్యలు చేపడుతూ భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకున్నారు. జాతరను విజయ వంతం చేసి అధికారులు, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

108 సర్వీసులో ఉద్యోగ నియామకాల భర్తీ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఈ ఎం ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సంస్థ లో అత్యవసర ఎమర్జెన్సీ 108 అంబులెన్స్ లో ఉద్యోగ నియామకాలకు దరఖాస్తులను యాదాద్రి జిల్లా వ్యాప్తంగా భువనగిరిలో తాతానగర్ వెటర్నరీ హాస్పిటల్ మీటింగ్ హాల్లో నిర్వహించారు. 108 అధికారులు ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్, హెచ్ఆర్ డిపార్ట్మెంట్ శ్రీనివాస్ , ఎమ్మెల్సీ హరిశంకర్ ఫ్లీట్ కోఆర్డినేటర్ మహబూబ్, ఈ ఎం ఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టులకు 15 మంది మంది , పైలెట్ పోస్టులకు 30 మంది జిల్లా వ్యాప్తంగా ఇంటర్వ్యూలకు హాజరుకాగా, అందులో పైలెట్ పోస్ట్ కు 15 మంది ఈఎంటి పోస్టుకు 6 సెలెక్ట్ చేసినట్లు తెలిపారు

వైద్యాధికారికి సన్మానం

నవతెలంగాణ- రాజాపేట

మండల కేంద్రంలో ప్రాథమిక ఆసుపత్రి జాతీయస్థాయి లో ఉత్తమ ఆసుపత్రిగా గుర్తింపు పొందిన సందర్భంగా డాక్టర్ భరత్ కుమార్‌ను గురువారం టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేర్వేరుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు షర్టు తిరుమలేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, ఆడెపు శ్రీశైలం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, జస్వంత్, మంచాల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచడానికే టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-మోత్కూర్

పదో తరగతి విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచడానికి టాలెంట్ టెస్ట్‌లు ఎంతో ఉపయోగపడతాయని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్ కుమార్ కోరారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 12 న మోత్కూర్ ఉన్నత పాఠశాల ఆవరణలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం మోత్కూర్ లో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ లో జరిగే పదో తరగతి పరీక్షలపై విద్యార్థుల్లో ఉండే భయాన్ని, ఆందోళనను పోగొట్టేందుకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ లో ప్రభుత్వ విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అన్ని పాఠశాలల నుంచి ఎస్ఎస్ సీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మోత్కూర్ మండల అధ్యక్షుడు ఇంజ ప్రశాంత్, నాయకులు సతీష్, సైదులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : పదోతరగతి పరీక్షలపై విద్యార్థులకు భయాందోళనలు పోగొట్టడానికి టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు అన్నారు. మండల కమిటీ సమావేశం గురువారం స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో మండలసహాయకార్యదర్శి పోలేపాక విష్ణు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12 న ఆదివారం వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగబోయే 10 వ తరగతి విద్యార్థుల జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుగ్గిల భారత్,విష్ణు,ఉపేందర్,వేముల ఇమ్మానిల్,చింటూ యాదవ్,సాయి,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పెద్దగట్టు జాతర

-వైభవంగా మకరతోరణం తరలింపు

-హుండీ లెక్కింపు.

నవతెలంగాణ- చివ్వేంల



దురాజ్‌పల్లి లింగమంతులస్వామి జాతర (పెద్దగట్టు) ముగిసింది. గురువారం ఐదవ రోజు లింగన్నను దర్శించుకోవడానికి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. జాతర కు తెలంగాణ, ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల నుంచి యాదవ కులస్తులతోపాటు, ఇతర భక్తులు తండోప తండాలుగా వచ్చారు. ఐదురోజుల్లో సుమారు 15 లక్షల మందికి పైగా భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఐదు రోజుల పాటు కళకళలాడిన దురాజ్‌పల్లి, సూర్యాపేట ప్రాంతాలు గురువారం భక్తులు తిరుగుముఖం పట్టడంతో ఇప్పుడిప్పుడే ఖాళీ అవుతున్నాయి.

ఐదో రోజు...మూల విరాట్

అలంకరణకు ఉపయోగించే మకరతోరణం తొలగించారు...దీంతో ఐదు రోజుల పాటు జరిగే పెద్దగట్టు జాతర ముగిసింది .ఓ లింగా ఓలింగా అంటూ ఐదు రోజుల పాటు స్వామివారిని పూజించిన లింగమంతుల స్వామి భక్తులు తిరిగి తమతమ స్వగ్రామాలకు పయన మవుతున్నారు . ఆనాదిగా సంప్రదాయంగా, గొల్లగట్టు జాతరలో మొక్కులు చెల్లించి రెండేండ్ల తర్వాత మరోమారు ఇంతే ఘనంగా జాతరకు వస్తామని లింగ మంతుల స్వామికి చెప్పి మరీ వెళ్తారు.ఐదురోజుల పాటు ఆటపాటలతో భేరీల చప్పుళ్ళతో ఆ లింగమయ్య నామస్మరణలో భక్తులు ఆనంద పారవశ్యంతో పెద్దగట్టు జాతర నిర్వహించడం జరిగింది.

స్వల్పంగా పెరిగిన హుండీ ఆదాయం...

ఐదురోజుల పాటు సాగిన పెద్దగట్టు జాతర (లింగమతుల స్వామి) ఆదాయం పెరిగింది..గత జాతర (2021)లో హుండీ ఆదాయం 23,28,955 రాగా 25,71,294. బంగారం 550గ్రాములు, వెండి 2గ్రాముల, రావడం జరిగింది....

హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోడి సైదులు యాదవ్, ఈవో కుశలయ్య, ఆర్డీవో రాజేంద్ర కుమార్,తహసీల్దార్ రంగారావు, దేవదాయ శాఖ సహాయ కమిషనర్ మహేందర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు...

ఆర్టీసీకి రూ.13.80లక్షల ఆదాయం

పెద్దగట్టు జాతర సందర్భంగా ఆర్టీసీ కి రూ.13.80లక్షల ఆదాయం సమకూరింది. 120 బస్సులను ఏర్పాటు చేయగా 600 ట్రిప్పుల ద్వారా 50వేల మంది భక్తులను పెద్దగట్టు కు తరలించారు.



టైలరింగ్, బ్యూటీషియన్‌లో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎస్ఏజీ నాన్ న్యూట్రిషన్ పథకం ద్వారా 14 నుండి 18 సంవత్సరాలు గల కిశోర బాలికలకు టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ ఏ. అనిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ జిల్లాలోని నల్లగొండ, మునుగోడు, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, నాంపల్లి, నకిరేకల్, మండలాలలో అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్నగర్ మండలాలు యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి, ఆలేరు మండలాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. టైలరింగ్ కోర్సు 45 రోజులు, బ్యూటీషన్ కోర్సు 30 రోజులు ఉంటుందని, పై రెండు కోర్సులలో శిక్షణ తీసుకునే బాలికలు ఎనిమిదవ తరగతి పాసై ఉండాలని తెలిపారు. ఆసక్తిగల కిశోర బాలికలు సంబంధిత అర్హత గల జిరాక్స్ ప్రజలతో నల్లగొండ జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణం కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7660022517 ను సంప్రదించాలన్నారు.

మెస్ చార్జీలు పెంచాలని సీఎం కేసీఆర్‌కు లేఖ

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాల్లో, గురుకులాల్లో చదువుకునే విద్యార్థుల మెస్ చార్జీలను పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాసినట్టు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016లో పెంచిన మెస్ చార్జీలతోనే విద్యార్థులకు మెనూ అందిస్తునారని అవి విద్యార్థులకు ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని తెలిపారు. చాలి చాలని మెనుతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా 3వ తరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులందరికి రూ.2,000 లు చెల్లించాలి, ఇంటర్ ఆపైన చదివే విద్యార్థులకు రూ.3,000 లు ఇచ్చి విద్యార్థులకు న్యాయం చేయాలని సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు.

రసూల్‌పురం నుండి దుప్పలపల్లి రైల్వే బ్రిడ్జి వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలి

● సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఐదు గ్రామాల ప్రజలు మంత్రికి వినతి

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ మండలంలోని రసూల్‌పురం గ్రామం నుండి దుప్పలపల్లి రైల్వే బ్రిడ్జివరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) నల్లగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో రసూల్ పురం, వెలుగు పల్లి, ముషంపల్లి, జీకే.అన్నారం, అన్నారెడ్డిగూడెం గ్రామ ప్రజలు గురువారం అసెంబ్లీ ఆవరణలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం వ్యవసాయ పనుల నిమిత్తము రసూల్పూర్ నుండి దుప్పలపల్లి అద్దంకి బైపాస్ రోడ్డు ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను తరలిస్తూ ఉంటామని తెలిపారు. అ రోడ్డు మట్టి రోడ్డు కావడంతో వర్షకాలంలో వర్షాలకు గుంతలు పడి వాహనాలు వెళ్ళకుండ బురదలు దిగబడి చాలా ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. ఈ రోడ్డు వెంటపై గ్రామాల ప్రజలు మాత్రమే కాక ఇతర 3 మండలాల ప్రజలు సూర్యాపేట, నకిరేకల్, మిర్యాలగూడ మొదలగు ప్రాంతాలకు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారన్నారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న రోడ్డు గుంతలమయం అయి ప్రజలు చాలా ఇబ్బందులకు, ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని కలెక్టర్‌కి, ఇతర అధికారులకు కూడా విన్నవించుకున్న రోడ్డు పరిష్కారం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రోడ్డు మంజూరు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, సయ్యద్ హషం, పార్టీ మండల అధ్యక్షులు నలపరాజ సైదులు, నాయకులు కొండ వెంకన్న, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



నల్లగొండ నుండి ముషంపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి
మంత్రికి వినతిపత్రం అందజేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి, ముదిరెడ్డి

నల్లగొండ నుండి ముషంపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి గురువారం హైదరాబాదులోని అసెంబ్లీ ఆవరణలో రోడ్డు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ముషంపల్లి గ్రామం మీదుగా త్రిపురారం, మాడ్గులపల్లి, నిడమనూరు, కనగల్ మండలాల నుండి సుమారు 30 గ్రామాల ప్రజలు నిత్యం రవాణా చేస్తుంటారన్నారు. ఈ రోడ్డులో గత 20 సంవత్సరాలుగా కనీసం గంపెడు మట్టి కూడా పోయనటువంటి పరిస్థితి ఉందని తెలిపారు. వాహనాల రద్దీ బాగా పెరగడంతో రోడ్డు ఇరుకుగా ఉండి గుంతలు పడటం వలన నిత్యం ప్రమాదాలు జరగి ఇప్పటికే అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది క్షతగాత్రులై కుటుంబాలకు భారంగా మిగిలారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీటీ రోడ్డు పూర్తిగా గుంతలమయం కావడంతో ఆర్టీసీ బస్సులు సైతం గ్రామాలలోకి రావడం లేదన్నారు. బస్సులు రాకపోవడంతో పేద విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు దూరమవుతున్నారని తెలిపారు. దీంతో అనేక మంది పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. నల్లగొండకు కూతవేటు దూరంలో ఉన్న ఈ గ్రామాలలో ప్రభుత్వ ఉద్యోగులు సైతం డ్యూటీ నిర్వహించాలంటే బస్సులు, ఆటోలు నడవలేని పరిస్థితి ఉన్నందున డ్యూటీకి వెళ్లలేకపోతున్నారని చెప్పారు. ఈ విషయాన్ని అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఎటువంటి స్పందన రాలేదన్నారు. ఇప్పటికైనా అధికారులతో పరిశీలన జరిపి ముషంపల్లి నుండి నల్లగొండ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేసేందుకు తగిన నిధులను ఏర్పాటు చేసి డబుల్ రోడ్డు నిర్మాణం జరిపి మా ప్రాంత ప్రజల ప్రాణాలను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడగు నాగార్జున, సయ్యద్ హాశం, మండల అధ్యక్షులు నలపరాజు సైదులు, మండల నాయకులు కొండ వెంకన్న తదితరులున్నారు.

పాలడుగు రాములమ్మ మృతికి సీపీఐ(ఎం) సంతాపం

నవతెలంగాణ-నల్లగొండ

సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున తల్లి రాములమ్మ (76) గురువారం సాయంత్రం మృతి చెందారు. ఆమె మృతికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తుందని జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి గురువారం పట్టణంలో తెలిపారు. ఆమె అంత్యక్రియలు నల్లగొండ మండలం చందనపల్లి శుక్రవారం ఉదయం 11 గంటలకు జరుగుతాయని చెప్పారు.

ఆయిల్ ఫాం క్షేత్రాన్ని సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



రైతులు వరి పంటనే కాకుండా లాభదాయకమైన ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ నల్లగొండ మండలం జీకే. అన్నారం గ్రామంలో ఆయిల్ ఫాం సాగు చేస్తున్న శ్యామల రైతు వ్యవసాయ క్షేత్రం, కనగల్ మండలం చర్ల గౌరారంలో ఆయిల్ ఫాం సాగు చేస్తున్న విజయనాథ్ రెడ్డి రైతు వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి ఆయిల్ ఫాం పంట సాగు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యాన వనశాఖ అధికారులు, రైతులు ఆయిల్ ఫాం పంట సాగు వివరాలు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో ఆయిల్ ఫాం సాగుకు అనుకూలమైన నేలలు ఉన్నందున నీటి వసతి ఉన్న రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగుకు మొక్కలు, ఎరువులు, డ్రిప్ పరికరాలకు కల్పిస్తున్న రాయితీలు వినియోగించుకుని వరి పంటతో పాటు లాభ దాయక మైన ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలని కోరారు.

కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

నల్లగొండ పట్టణంలో ఓల్డ్ సిటీలోని గాంధీ పార్క్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణా రెడ్డి సందర్శించారు. శిబిరం నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. నేత్ర పరీక్షలు చేయించుకునేందుకు ప్రతి రోజు ఎంత మంది వస్తున్నారు, కంటి అద్దాలు, మందులు సరిపడా స్టాక్ అందుబాటులో ఉందా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శిబిరాల వద్ద అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. శిబిరాలకు వచ్చే వారికి మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

కంటివెలుగు దేశానికే ఆదర్శం



● ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమం భారతదేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శమని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డిపేర్కొన్నారు. జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డితో కలిసి గురువారం మండల పరిధిలోని నార్కట్‌పల్లి, చెరువు గట్టు గ్రామాలలో కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమంతో ప్రతి ఒక్కరికి అంధత్వం దూరం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, నార్కట్ పల్లి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, చెరువుగట్టు సర్పంచ్ మల్గా బాలకృష్ణ, చెరువుగట్టు ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, నార్కట్ పల్లి ఎంపీటీసీ పుల్లంల ముత్తయ్య, కో ఆప్షన్ సభ్యులు వాజిద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బడుగు శ్రీరాములు, కంటి వెలుగు వైద్య అధికారి మనీషా, డీఈఓ జ్యోతి, కంటి వైద్య నిపుణులు వసీం, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

డివైడర్ తొలగింపు

నవతెలంగాణ-హాలియా



హాలియా మున్సిపాలిటీ 11వ వార్డు, 12వ వార్డు, ప్రజలు నిత్యం వెళ్లే రహదారి అయినా వీరయ్య నగర్ హాలియా సెంటర్‌కి వెళ్ళాలన్నా, మిర్యాలగూడ రోడ్డుకు వెళ్లాలన్న బస్టాండు వద్దకు వెళ్లి తిరిగి రావాల్సి వస్తున్ననందున డివైడర్‌ను గురువారం తొలగించారు. డివైడర్ తొలగింపు గురించి పలు మార్లు 12వ వార్డ్ కౌన్సిలర్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకటరెడ్డి హాలియా మున్సిపల్ కమిషనర్, హైవే అధికారులని సంప్రదించి గురువారం హైవే 65 సిబ్బందితో కలిసి డివైడర్‌ను తొలగించి ప్రమాదాలకు గురి కాకుండా నిత్యం వెళ్ళే విధంగా మార్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రాంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

11న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 11 న ఉదయం 10.30 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎస్. ప్రేమ్ కరణ్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

నేడు ప్రజా ర్యాలీ

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

సమాచార హక్కు పరిరక్షణ సమితి (ఎస్ హెచ్ పి ఎస్) ఆధ్వర్యంలో నేడు ఉదయం 9 గంటలకు నల్లగొండ పట్టణంలో ప్రజా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మెన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాలీ తిరుమల నగర్ వీటి కాలనీ నుండి గడియారం చౌరస్తాలోని అమరవీరుల స్తూపం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యావంతులు, మేధావులు, విలేకరులు, కళాకారులు, పుర ప్రముఖులు, ర్యాలీలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

పాలడుగు నాగార్జునకు మాతృవియోగం

● నేడు చందనపల్లిలో అంత్యక్రియలు

నవతెలంగాణ-నల్లగొండ



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున తల్లి పాలడుగు రాములమ్మ(70) గురువారం అనారోగ్యంతో నల్లగొండ మండలం చందన పల్లి గ్రామంలో మృతి చెందారు. ఈమెకు నలుగురు కుమారులు ఓ కుమార్తె ఉన్నారు. పాడడుగు నాగార్జున మొదటి కుమారుడు ఈయన భార్య ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, రెండవ కుమారుడు కృష్ణ నాలుగో కుమారుడు ఆంజనేయులు కళాకారులు కాగా మూడవ కుమారుడు పాండు మృతి చెందారు. కుమార్తె కొండమడుగు నాగమణి యాదాద్రి భువనగిరి పార్టీ సభ్యులుగా ఉంటూ ఐద్వా మండల బాధ్యతలో ఉన్నారు. ఈమె భర్త కొండ మడుగు నరసింహ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు. రాములమ్మ అంత్యక్రియలు శుక్రవారం మండలంలోని చందన పల్లి గ్రామంలో జరుగుతాయని కుటుంబ సభ్యులు వెల్లడించారు.

రాంరెడ్డి సేవలు మరువలేనివి



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మెన్, పాల సంఘం మాజీ చైర్మెన్ సుర్కంటి రాంరెడ్డి (76)మృతి చెందారు. గురువారం ఆయన మృతిపట్ల సీపీఐ(ఎం)సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మాజీ జెడ్పీటీసీ మెంబరు పామనుగుల్ల అచ్చాలు సంతాపం వ్యక్తం చేసి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాంరెడ్డి సేవలను కొనియాడారు. రాంరెడ్డికి ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల రూరల్ కార్యదర్శి అరూరి శీను, నాయకులు పంది నరేష్, శంభయ్య, సుర్కంటి బుచ్చి రెడ్డి, వివిధ పార్టీల నాయకులు అంశల సత్యనారాయణ, మాస రమేష్, బొంతల రామకృష్ణా రెడ్డి, కావలి క్రిష్ణ, గంగాదేవి సైదులు, బోరం శ్రీనివాస్ రెడ్డి, కొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఆర్ బ్రదర్స్ తరఫున ఆడపిల్లలకు ఆర్థిక భరోసా

● ఫ్లోర్ లీడర్ లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



బీఎల్ఆర్ బ్రదర్స్ తరఫున ఆడపిల్లలకు ఆర్థిక భరోసా కల్పిస్తానని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు అభిమానులతో కలిసి గురువారం ఆయన నివాసంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సుకన్య సమృద్ధి యోజన పథకం కింద నియోజకవర్గం వ్యాప్తంగా 0-10 ఏండ్ల వయసు కలిగిన బాలికలను గుర్తించి వారికి పోస్ట్ ఆఫీసులో ఖాతాలు తెరుస్తామన్నారు. ఈ నెల 18న బీఎల్ఆర్ బ్రదర్స్ తరఫున ఎంత జమ చేస్తమన్న విషయం ప్రకటిస్తామని తెలిపారు. పార్టీ మార్పు గ్రూపు తగాదాలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు బీఎల్ఆర్ సమాధానం ఇస్తూ తాను కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని, కాంగ్రెస్ అదిష్టానం ఆదేశాల మేరకు పని చేస్తూ తన ఆసక్తి మేరకు బీఎల్ఆర్ బ్రదర్స్ తరఫున సేవ కార్యక్రమాలు చేపడుతానని పేర్కొన్నారు. గ్రూపు తగాదాలు కాంగ్రెస్ పార్టీలో సహజం అన్నారు. త్వరలో జోడో యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చిలుకూరు బాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు అనిత, నాగలక్ష్మి, శేఖర్ రెడ్డి, రామకృష్ణ, జానీ, రవి నాయక్, మహిమూద్ నాయకులు అర్జున్, గౌస్, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-నార్కట్ పల్లి



గుర్తుతెలియని వ్యక్తికి గుర్తు తెలియని వాహనం నార్కట్‌పల్లి అద్దంకి రహదారిపై ఢీకొట్టి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం తెల్లవారుజామున జరిగింది. స్థానిక ఎస్సై బొడిగె రామకృష్ణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున ఒక గుర్తు తెలియని వ్యక్తి వయస్సు సుమారు 30 నుండి 35 సంవత్సరాల వ్యక్తి యల్లా రెడ్డి గూడెం గ్రామంలో గల రామ్ నగర్ కాలనీ నందు అద్దంకి-నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారి-02 రోడ్‌పై నడుచుకుంటూ వెల్లుతుండగా అదే సమయములో నార్కెట్ పల్లి వైపు నుండి నల్లగొండ వైపు వెళ్ళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో వ్యక్తి అక్కడికక్కడే మరణించగా మృతదేహంను నల్లగొండ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. సదరు మృతుడిపై బ్ల్యూ కలర్ జీన్స్ పాయింట్, క్రీమ్ కలర్ ఫుల్ హండ్స్ షర్ట్ కలదు. కావున సదరు మృతుని గుర్తుపట్టినా వారు నార్కట్‌పల్లి పోలీసు వారిని సంప్రదించాలని పేర్కొన్నారు. గుర్తుతెలియని వ్యక్తిని ఆచూకీ తెలిసినవారు ఎస్ఐ బీ.రామకృష్ణ ఎస్ఐసెల్ 9440795635. సీఐ కే.శివరాంరెడ్డిసెల్.9440795610 నెంబర్లకు తెలియజేయాలన్నారు.

ఇండ్లు, స్థలాలు ఇవ్వమంటే ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

● సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య



నవతెలంగాణ-నల్లగొండ

అర్హులైన పేదలందరికీ ఇండ్లు, స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని ప్రజాసంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు చలో హైదరాబాద్ వెళ్తున్న ప్రజా సంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామికమని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య అన్నారు. గురువారం చలో



హైదరాబాదును అడ్డగిస్తూ ముందస్తుగా వన్ టౌన్ సీఐ గోపి ఆదేశాల మేరకు ఎస్సై వెంకట్‌రెడ్డి కతాల గూడంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్యను అరెస్ట్ చేసి వన్ టౌన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో దండంపెల్లి సత్తయ్య విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సంఘాల పోరాట కమిటీ జిల్లా స్థాయిలో వివిధ రూపాలలో



ఆందోళన పోరాటాలు నిర్వహించిన పేదలంతా చలో అసెంబ్లీ ఇందిరాపార్క్ ధర్నాకు వెళ్తున్నారన్నారు. పేదలకు ఇండ్లు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా ఉన్న ప్రభుత్వం ప్రజాసంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి అడ్డుకోవాలని చూడడం సిగ్గుచేటన్నారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు..అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని తెలిపారు. అరెస్టులను అధిగమించి వేలాదిమంది హైదరాబాదుకు తరలి వెళ్లారని చెప్పారు. ప్రభుత్వం పునరాలోచన చేసి గుడిసెలేసుకున్న పేదలకు ఇండ్ల పట్టాలిచ్చి, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని పేదలకు ప్రభుత్వమే భూమి కొనుగోలు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేలాదిమంది 125 గజాల స్థలం కలిగి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ ఆర్థిక సహకారం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. అరెస్ట్ అయిన వారిలో వివిధ ప్రజా సంఘాల పట్టణ నాయకులు ఊట్కూరి మధుసూదన్‌రెడ్డి, మారగోని నగేష్, నాగమణి తదితరులు ఉన్నారు.

ఐద్వా నాయకులు...

అర్హులైన వారందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ప్రజా సంఘాల పోరాట కమిటీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ వెళ్తున్న ప్రజాసంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామిక చర్యని ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి అన్నారు. గురువారం చలో హైదరాబాద్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఐద్వా నాయకులు వెళ్తుండగా వన్ టౌన్ సీఐ గోపి ఆదేశాల మేరకు డీవీకే రోడ్ నుండి వెహికిల్‌లో వెళు



తుండగా ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అరెస్ట్ అయిన వారిలో ఐద్వా పట్టణ కమిటీ సభ్యులు నుస్రత్ ఉన్నిసా, జోరీ గల విజయ, జిల్లాపెల్లి సుగుణమ్మ పర్వతం యాదమ్మ, ఊబిది లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

నాంపల్లి : అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ప్రజాసంఘాల పోరాట కమిటీ పిలుపుమేరకు గురువారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న ప్రజా సంఘాల



నాయకులను నాంపల్లి పోలీసులు గురువారం ఉదయాన్నే ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన నిరుపేదలకు ఇండ్లు, స్థలాలను కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించడానికి వెళ్తున్న నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అన్నారు.

మిర్యాలగూడ : ఇండ్లు, స్థలాలపై గురువారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు వెళ్తున్న సీఐటీయూ నాయకులను మిర్యాలగూడ మండల పోలీస్ స్టేషన్‌లో ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, ప్రజా నాట్యమండలి జిల్లా కన్వీనర్ పాండురంగారావు ఉన్నారు.

దామరచర్ల : అర్హులైన పేదలందరికీ ఇండ్లు, స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని చలో హైదరాబాద్ వెళ్తున్న ప్రజా సంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామిక చర్యని గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మాలోతు వినోద్ నాయక్ అన్నారు. చలో హైదరాబాద్‌కు వెళ్ళకుండా ప్రజా సంఘాల నాయకులు పాపానాయక్, వినోద్, సుబాని, రవి, పిచ్చయ్యలను గురువారం పోలీసు ముందస్తుగా అరెస్ట్ చేసి వాడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో మాలోతు వినోద్‌నాయక్ విలేకరులతో మాట్లాడారు.

ప్రజలను మోసం చేసే విధంగా రాష్ట్ర బడ్జెట్

● వచ్చే నెల నుండి నియోజకవర్గాల్లో పర్యటన

● ప్రగతి భవన్‌ను ప్రజా దర్బార్‌గా మార్చాలి

● ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెలగారడిగా ఉందని, అతి త్వరలో ఎన్నికలు రానుండడంతో ఎన్నికల ముందు ప్రజలను మోసం చేసే విధంగా బడ్జెట్ ఉందని భువనగిరి ఎంపీ, కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపైనర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. గురువారం నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనే రూ. 45 వేల కోట్లు ఖర్చు పెట్టకుండా మిగిల్చారని ప్రస్తుతం బడ్జెట్‌లో రెండు లక్షల 90 వేల కోట్లు బడ్జెట్ పెట్టి ఖర్చు పెట్టకుండా ప్రజలను మోసం చేసే కుట్ర జరుగుతుందన్నారు. బడ్జెట్‌లో ఏ రంగానికి ఎన్ని నిధులు కేటాయిస్తున్నారో చెప్పలేదని, దళితులకు భూ పంపిణీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఉద్యోగుల సంక్షేమంతో పాటు ప్రాజెక్టులకు, మిగిలిపోయిన అభివృద్ధి పనులకు ఎంత కేటాయిస్తున్నారోప్రకటించకపోవడంతోనే బడ్జెట్ ప్రకటన ఏ విధంగా ఉందో అర్థమవుతుందన్నారు. సర్పంచులు చేస్తున్న పనులకు బిల్లులకు రాక రాష్ట్రంలో 30 మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. జిల్లాలో అసైన్డ్ భూములను, రాజీవ్ గృహకల్ప ఇండ్లను కూడా అమ్మేశారని, రూ. 100 కోట్ల ప్రభుత్వ భూమిలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌ను కట్టడం దారుణమని ఆ ప్రాంతంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి పేదలకు ఇస్తే బాగుండేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో నల్లగొండ ఎమ్మెల్యేగా గెలిచి ప్రస్తుతం కట్టిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూలగొట్టి ప్రజల సౌకర్యార్థం ఉపయోగిస్తామని, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని పానగల్ రోడ్డు పరిసరాల్లో తానే సొంత డబ్బులతో నిర్మిస్తానన్నారు. ప్రభుత్వం ధరణి పేరుతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్ తండ్రి మారయ్య మృతి చెందడంతో సీఎం వచ్చిన తరుణంలో రోడ్లను గుర్తించి బాగు చేస్తున్నారు తప్ప లోకల్ ఎమ్మెల్యే చేసింది ఏమీ లేదన్నారు. ఈనెల 13న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగుస్తాయని, వచ్చే నెలలో ప్రజలకు దగ్గరై వారి సమస్యలు తెలుసుకునేందుకు నల్లగొండ, ఖమ్మం, మహబూబ్నగర్, వరంగల్, రంగారెడ్డి జిల్లాలతో పాటు సౌత్ తెలంగాణలోని 50 నియోజకవర్గాల్లో స్టార్ క్యాంపైనర్‌గా విస్తృతంగా పర్యటిస్తానన్నారు. 50 నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో పాదయాత్ర, బైక్‌యాత్ర, బస్సుయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకుంటామన్నారు. తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన సమయంలోనే జిల్లాకు వందల కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేశానని, తెలంగాణ ప్రభుత్వం రోడ్లను తప్ప మరే అభివృద్ధి చేయలేదన్నారు. నల్లగొండ పట్టణంలో డిసెంబర్ నెలలో రూ.1 కోటితో ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల కోసం అధునాతన టాయిలెట్‌లతోపాటు డ్యూయల్ డెస్క్ బెంచ్‌లను, అవసరమైన సౌకర్యాలను కల్పించానన్నారు. పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నల్లగొండ జెడ్పీటీసీ వంగూరు లక్ష్మయ్య, ఎంపీపీ మనిమిద్దే సుమన్, గుమ్మల మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.35 లక్షల వ్యయంతో మురగదొడ్ల నిర్మాణం

● ఎన్‌సీసీ సభ్యులు పెద్దిరాజు

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని పులిచెర్ల గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 35 లక్షల రూపాయలతో ఎన్సీసీ ఆధ్వర్యంలో టాయిలెట్లు, మరుగుదొడ్లను నిర్మించినట్టు ఎన్‌సీసీ సభ్యులు పెద్దిరాజు తెలిపారు. గురువారం టాయిలెట్లు, మరుగుదొడ్లను ఎన్సీసీ సభ్యులు పెద్దిరాజు, మండల విద్యాధికారి బాలునాయక్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పులిచెర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ ఆహ్వానం మేరకు వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సుదీర్ఘ 40 సంవత్సరాల విద్యార్థినీ విద్యార్థుల చిరకాల కోరిక నేటితో నెరవేరిందన్నారు. గత ప్రధానోపాధ్యాయులు కీర్తిశేషులు చంద్రశేఖర్ ప్రపోజల్ మేరకు ఎన్సీసీ లిమిటెడ్ నుండి 35 లక్షల రూపాయలతో విద్యార్థుల కోసం టాయిలెట్ మరుగుదొడ్లను నిర్మించామన్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు ఆటలో పాటల్లో చదువులో రాణించి పాఠశాలకు మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. అదేవిధంగా దాతల సాయంతో నిర్మించిన టాయిలెట్ మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన బిల్డింగ్‌ను సకాలంలో ప్రపోజల్ పెట్టి వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి సైదమ్మ నాగయ్య, ఎంపీటీసీ దేవసాని లక్ష్మమ్మ పుల్లారెడ్డి, ఉప సర్పంచ్ చిరంజీవి, ఎస్ఎంసీ చైర్మెన్ లింగమ్మ, పీఆర్సీ పరమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పేదింటి ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి వరం

నవతెలంగాణ -అర్వపల్లి

కల్యాణ లక్ష్మి పథకం షాదీ ముబారక్ పేదింటి ఆడపిల్లలకు ఒక వరం లాంటివని మండల ఎంపీపీ మన రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. వీకే గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులలను 125మంది లబ్ధిదారులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్విని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్ రెడ్డి, తహసీల్దార్ యాదగిరి రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్ లు, భైరబోయిన సునీత రామలింగయ్య పుప్పాల శేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

ఇష్టానుసారంగాచెరువు మట్టి తరలింపు

- పట్టించు కోని అధికారులు

నవతెలంగాణ - ఆత్మకూరు ఎస్



మండల పరిధిలో ముక్కుడు దేవులపల్లి గ్రామం పిల్లిబోయిన కుంట లో గురువారం ఇస్తానుసారంగా మట్టి తరలిస్తున్నారు.గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిది జేసీబీ ట్రాక్టర్ ల తో భారీ గా తరలిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తరుచు చెరువు మట్టి తవ్వకాలు చేస్తున్న సంబంతఅధికారులు పట్టించు కోవడం లేదని ఆరోపిస్తున్నారు. అక్రమంగా చెరువు మట్టి తరలింపు పై ఐబీ ఏఈ రామారావు ను వివరణ కోరగా అనుమతి లేకుండా చెరువు మట్టి తరలిస్తున్న వారి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



మరుపురాని నేత పున్నంరాజు

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని యాతవాకిళ్లకు చెందిన కోలాహలం పున్నంరాజు మరపురాని నేత అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండునాయక్, మండల కార్యదర్శి మాలోత్ బాలునాయక్ అన్నారు. గురువారం ఆయన 35వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనేకమంది పేద ప్రజల కోసం నిరంతరం పోరాడిన గొప్పనేత అని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎస్.జగన్ మోహన్‌రెడ్డి, పొదిల సైదులు, సయ్యద్ రన్ మియా, కంటు కోటయ్య, రూపావత్ వాలిబాయ్, ఆర్.వినోద్, చల్ల లింగయ్య, పొడిచెట్టి రాము, డీ.హరియానాయక్, బీ.శంబయ తదితరులు పాల్గొన్నారు.

యతవాకిల్లలో...

పున్నంరాజు స్వగ్రామంలో ఆయన స్తూపంవద్ద కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోలాహలం లక్ష్మీ నరసింహరాజు, మాజీసర్పంచ్‌లు కోలాహలం విశాలాంధ్ర, కోలాహలం కృష్ణంరాజు, యల్లవుల నాగయ్య యాదవ్, బైరు శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గోస బీజేపీ భరోసాను విజయవంతం చేయండి

నవతెలంగాణ-పెన్ పహాడ్

ఈ నెల 10 నుండి 25 వరకు అవసరమైతే మార్చి 3 తేదీవరకు గ్రామాల్లో ప్రజా గోస బీజేపీ భరోసా పేరున ప్రతి గ్రామంలో నిర్వహించే సమావేశాలు విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల పార్టీ అధ్యక్షుడు పోకల రాములు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సత్య గార్డెన్స్‌లో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో గుర్తించిన సమస్యలపై కరపత్రాలను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు, కట్యూరి కార్తిక్ రెడ్డి, భూక్యా నరహరి, చెన్నూ రమణారెడ్డి, అల్ల మల్సూర్, మామిడి శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.



నిరాశపరచిన తెలంగాణ బడ్జెట్

నవతెలంగాణ-గరిడేపల్లి

ఈ నెల 6వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బీసీలను తీవ్రనిరాశకు గురిచేసిందని జాతీయ బీసి సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు రాంబాబుగౌడ్ ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం మండలంలోని కీతవారిగూడెంలో జరిగిన బీసిసంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు లక్షలకోట్ల బడ్జెట్‌లో జనాభాలో 56శాతం వున్న బీసీలకు కేవలం ఆరు వేల కోట్లు కెటాయించటం దారుణమని, అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ బీసీల పట్ల వ్యతిరేఖతను చూపిస్తూన్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంగళగిరి వెంకన్న, అమరగాని వెంకటేశ్వర్లు, నర్సింగు నాగేశ్వరావు, రామినేని సైదులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ - తిరుమలగిరి

ప్రాధమిక ఆరోగ్య కేంద్రం తిరుమలగిరి అధ్వర్యంలో మున్సిపల్ పరిధి రెండవ వార్డులో గురువారం నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం పాల్గొని ప్రారంభించారు. మండలంలోని కోట్యా నాయక్ తండా లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ. నేమురుగొమ్ముల స్నేహలత ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కోట చలం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్ రెడ్డి, డాక్టర్ మల్లెల వందన,మునిసిపల్ కౌన్సిలర్ హనుమంతు,సర్పంచ్ ధరావత్ హైమవతి రామోజీ,ఎంపీటీసీ రంగమ్మ, సీహెచ్‌ఓ బిచ్చు నాయక్, ఎంపీఓ .మా రయ్య,క్యాంప్ డాక్టర్లు వాసవి, సమత రాణీ, సూపర్ వైజర్ రామచంద్ర, స్వరూప కుమారి,మునిసిపల్ మేనేజర్ ఖదీర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.





స్నేహితుని కుటుంబానికి చేయూత

నవ తెలంగాణ -ఆత్మకూరు ఎస్



మండలపరిధిలోని కోటినాయక్ తండా చెందిన బానోత్ మధు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న నెమ్మికల్‌లో జెడ్పీహెచ్ చదివిన 1996-97- 10వ తరగతి బ్యాచ్ చిన్న నాటి స్నేహితులు రూ. 25 వేలు గురువారం పెద్దకర్మ సందర్భంగా మృతుడు మధు భార్య, ఇద్దరు పిల్లలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తరగతి మిత్రులు ఉపేంద్రాచారి, బుడిగే సైదులు, గోపగాని సత్యం, మడ్డి మల్లేష్,నాగిరెడ్డి అచ్చమ్మ శంకర్, మీరా,గుగులోతు వెంకన్న, అయోధ్య రాములు, రవీందర్ సత్తి రెడ్డి పాల్గొన్నారు.

సంకినేని పరామర్శ నివాళి

నవతెలంగాణ -ఆత్మకూరుఎస్

మండలంలోని కోటినాయక్ తండ గ్రామానికి చెందిన బానోత్ మధు దశదిన సంతాప కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులుసంకినేని వెంకటేశ్వరరావు హాజరై మధు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.నివాళులర్పించిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి పాటీ కరుణాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంధ్యాల సైదులు , జిల్లా నాయకులు పందిరి మాధవరెడ్డి, తుక్కాని మన్మధ రెడ్డి , తదితరులు ఉన్నారు.

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మిని అక్రమ అరెస్టు చేసిన పోలీసులు

- ఖండించిన ప్రజా సంఘాలు

నవ తెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలోని పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయిస్తామంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నా కు బయలుదేరిన ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మిని హైదరాబాద్ నగర పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది పేద ప్రజలు ఇండ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ,అయిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక గ్రామాలలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టింది తప్ప నేటికీ లబ్ధిదారులను గుర్తించి ఇండ్లు మంజూరు చేయలేదన్నారు. ఇంటి స్థలం కలిగిన వారికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు కేటాయించి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మల్లులక్ష్మి అరెస్టును ఖండించిన ప్రజా సంఘాలు....

పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, డబల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ గురువారం హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి బయలుదేరిన ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ని హైదరాబాద్ నగరంలో అక్రమ అరెస్టు చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా నాయకులు నెమ్మది వెంకటేశ్వర్లు ,మట్టి పెళ్లి సైదులు, దండ వెంకటరెడ్డి, కోట గోపి, మేకన బోయిన సైదమ్మ ఎల్గూరి గోవింద్ లు పేర్కొన్నారు. అరెస్టు చేసిన మల్లు లక్ష్మిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పున్నంరాజు ఆశయసాధనకు కృషి



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

యాతవాకిళ్ళ మాజీ సర్పంచ్, సీపీఐ(ఎం) నాయకులు కోలాహలం పున్నంరాజు ఆశయసాధనకు కృషిచేయాలని సీపీఐ(ఎం) మండల నాయకురాలు తంగేళ్ళ వెంకటచంద్ర అన్నారు. గురువారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో కోలాహలం పున్నంరాజు 35వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పున్నంరాజు రైతులు, రైతుల కూలీల పక్షాన జరిగిన పలు ప్రజా పోరాటాల్లో ఆయన పాల్గొన్నారని, పార్టీ విస్తర్ణకు ఎనలేని కృషిచేశారని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తంగేళ్ళ గోపరాజు, నారాయణరెడ్డి, పారుపల్లి శ్రీనివాస్‌రావు, నూకల లక్ష్మీనర్సమ్మ, జింకల గోపి, పారుపల్లి శ్రీను, కుక్కడపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ఈనెల 22 23వ తేదీన ఢిల్లీలో నిర్వహించే ఐఎన్టీయూసీ ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న పిలుపునిచ్చారు. గురువారం హుజూర్‌నగర్ నియోజకవర్గం స్థాయి ఐఎన్టీయూసీ యూనియన్ నాయకుల సమావేశం గురువారం హుజూర్‌నగర్ ఇందిరాభవంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానిక ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు. ఐఎన్టీయూ దేశంలో 80 లక్షల సభ్యత్వం ఉందని అతిపెద్ద కార్మిక సంఘం నిలబడిందన్నారు. ఐఎన్టియుసి సంఘం బలోపే దానికి ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకువచ్చి అందుకుసంబంధించిన జీవోలుజారీ చేసి కార్మికులను వీధిన పడేసిందన్నారు. ప్రభుత్వానికి ఏమాత్రం కూడా కార్మిక సంక్షేమం పట్టి లేదన్నారు కార్మిక వ్యతిరేక విధానాల అవలంబించడమే కేంద్ర ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకొని ముందుకు వెళు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య నాయకులు మేళ్లచెరువు ముక్కంటి సలిగంటి జానయ్య చింతకాయల రాము, డీ. ముస్తఫా, పలువురు ఐఎన్టీయూసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాల ఎంపికలో జాప్యం

- జిల్లా పరిషత్ సీఈవో జీ. సురేష్

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండలంలో క్రీడా ప్రాంగణాల ఎంపికలో జాప్యం జరుగుతుందని జిల్లా పరిషత్ సీఈవో జీ.సురేష్ అన్నారు. గురువారం మండల పరిషత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలకు స్థలాలను గుర్తించి తక్షణమే పనులు చేపట్టాలని, వారం రోజులలో క్రీడా ప్రాంగణం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని గాజులమల్కాపురం గ్రామంలో సిద్ధమవుతున్న క్రీడా ప్రాంగణ స్థలమును, మెగాపల్లె ప్రకృతి వనమును సందర్శించి వేసవి సమీపిస్తున్నందున ప్రతి మొక్కను కాపాడేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో 50 మందికి తగ్గకుండా కూలీలతో ఉపాధి హామీ పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ యాదయ్య, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్, డీటీ పద్మ ఆర్ఐలు సుందరి మట్టయ్య, దైద స్వప్న, ఏపీవో రవి, ఈసీ ఏకస్వామి, టిఏలు అనూష, బుచ్చన్న, తదితరులు పాల్గన్నారు.



పెద్దగట్టు జాతరకు ముఖం చాటేసిన కాంగ్రెస్ నాయకులు

- జాతర లో కనిపించని అగ్ర నాయకులు, ప్రజాప్రతినిధులు, నిరాశలో కార్యకర్తలు

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ లోనే అతి పెద్ద రెండవ జాతర గా పెరు గాంచిన శ్రీ లింగమంతుల పెద్దగట్టు జాతర కు కాంగ్రెస్ నాయకులు మొఖం చాటేశారు. ఈ నెల 5 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఎంతో ఘనంగా జరిగిన జాతరలో కాంగ్రెస్‌కు చెందిన అగ్ర నేతలు,ప్రజాప్రతినిధులు మచ్చుకైనా కనిపించలేదు .ప్రధానంగా రెండు సంవత్సరాలు ఒకసారి వచ్చే ఈ జాతర యాదవ కులస్తులకే కాకుండా ఇతర కులస్తులు కూడా భారీ గా హాజరవుతారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్దగట్టు కు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.ఎంతో చరిత్ర, ప్రాధాన్యత కలిగిన పెద్దగట్టు జాతర కు రాష్ట్రం నుండి కాకపోయినా కనీసం ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీకే చెందిన ఒక్క నాయకుడు కూడా జాతర లో లింగన్న దర్శనానికి రాకపోవడం గమనార్హం. ప్రధానంగా జిల్లాలో గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన వారిలో మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి మోకాళ్ళ ఆపరేషన్ తో హైదరాబాద్ లో రెస్టు తీసుకుంటున్న విషయం తెలిసిందే. కాగా నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మావతి, అద్దంకి దయాకర్, డిసిసి జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ లు మాత్రం పెద్దగట్టు కు రాకపోవడం గమనార్హం. వీరే కాకుండా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మాజీ మంత్రి జానారెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి లతో పాటు ఇతర అగ్ర నాయకులు ఎవ్వరూ కూడా జాతర వైపు కన్నెత్తి చూడలేదు. కేవలం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి, ఓబీసీ డిపార్టమెంట్ వైస్ ఛైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్ లతో పాటు పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు మాత్రమే జాతరకు హాజరయ్యారు. ఈ క్రమంలో వీరిలో ఎదో ఓరిద్దరికి ఏమైనా వ్యక్తి గత కారణాలతో రాలేకపోయినా మరి మిగతా వారు పెద్దగట్టు కు ఎందుకు మొఖం చాటేశారనే విమర్శలు నెలకొన్నాయి.దీంతో కార్యకర్తలు నైరాశ్యం చెందుతున్నారు. ఇదిలావుండగా విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి,రాష్ట్ర పాడి పరిశ్రమల అభివృద్ధి మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర సాంస్కృతిక, పర్యటక శాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్,రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,తెలంగాణ షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్,జెడ్పి చైర్మన్లు దీపికా,డిసియంయస్ ఉమ్మడి నల్గొండ జిల్లా చైర్మన్ వట్టే జానయ్య యాదవ్, జిల్లా గ్రంధాలయాల చైర్మన్లు నిమ్మల శ్రీనివాస్ గౌడ్,రెగ్గట్టే మల్లికార్జున రెడ్డి లతో పాటు బి.ఆర్.యస్ కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొని పెద్ద గట్టును సందర్శించి లింగమంతుల స్వామికి ప్రత్యేక పూజలు చేసి సందడి చేశారు. ఇదే గాకుండా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరావు కూడా మాజీమంత్రి ఈటెల రాజేందర్ ని గట్టు కు ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కానీ కాంగ్రెస్ పార్టీ కి చెందిన అగ్ర నాయకులు మాత్రం జాతర ను విస్మరించడం ఆశ్చర్యంగా నెలకొంది. ప్రధానంగా జాతరకు రాష్ట్రం,ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి కాంగ్రెస్ కు చెందిన ఒక్క నాయకుడు, ప్రజాప్రతినిది కూడా హాజరు కాకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఒక వైపు అసెంబ్లీ కి ముందస్తు ఎన్నికలు జరుగుతాయనె ప్రచారం నెలకొన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో ఇంతగా అనాసక్తి నెలకొనడం గమనార్హం. కాగా జాతర కు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాజరవుతారని పెద్దగట్టు మాజీ ఛైర్మన్ మద్ది శ్రీనివాస్ యాదవ్ చెబుతూ వచ్చారు. కానీ ఆయన బి.ఆర్.యస్ లో చేరడంతో పెద్దగట్టు జాతర గురించి పట్టించుకునే నాధుడు కరువయ్యారు. ఏదిఏమైనా గురువారం తో జాతర ముగిసింది. మరి ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లాలో మైలేజీని పెంచుకోవడానికి ఎలాంటి ప్రయత్నాలు చేస్తుందో వేచిచూడాలి.

పాడి రైతులు వ్యాక్సినేషన్ సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ డి శ్రీనివాసరావు

నవతెలంగాణ- తుంగతుర్తి



పాడి రైతులు బ్రూ సెల్లా వ్యాక్సినేషన్ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి డి శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి బ్రుసెల్లా వ్యాక్సినేషన్ పరిశీలించి రైతులతో మాట్లాడారు. పశువులు,ఆడదూ డలకు ఈ వ్యాక్సిన్ వేయించాలని దీని ద్వారా దూడలు పెరిగి పెద్దగైన తర్వాత ఈ వ్యాక్సిన్ వాడిన పశువు లు ఆరోగ్యంగా ఉండడంతో పాటు అవి గర్భం దాల్చినప్పుడు అబార్షన్ అయ్యే పరిస్థితి ఉండదన్నారు. అనంతరం 50 పశువుల దూడలకు వ్యాక్సిన్ నేషన్ వేశారు. పాడి రైతు ఎల్లబోయిన సుశీల వేసిన గడ్డి రకాలను చూసి అభినందించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి ప్రసాద్, వెటర్నరీ అసిస్టెంట్ సుష్మ ,బుచ్చిబాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికునికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

నవతెలంగాణ-సూర్యాపేట



వృత్తిరీత్యా తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకుజారి కింద పడి తీవ్రంగా గాయపడిన బూర సైదులు కు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని తెలంగాణ కల్లగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఏలూగురి గోవిందు, జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సైదులు ను వారు పరామర్శించి మాట్లాడారు. చివ్వెంల మండలం కుడ కుడ గ్రామానికి చెందిన బూర సైదులు తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకుజారి కింద పడటం వల్ల కుడి కాలు తోంట్టి లో పూర్తిగా విరిగి నడుము విరిగిందన్నారు. అక్కడక్కడ బలమైన గాయాలు కాగా 108 ద్వారా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులు చికిత్స చేయిస్తున్నారని తెలిపారు. కార్పొరేషన్ నుండి 25 వేలు ఇవ్వాలని కోరారు. పదిలక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుణగంటి కృష్ణ, జేరిపోతుల కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు సైదులు, గౌడ సంఘ మాజీ అధ్యక్షులు పంతంగి శ్రీను, జై గౌడ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పతంగి దశరథ, బూర నాగయ్య, బూర శ్రీను, బూర రవి ,బూర ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ -అర్వపల్లి

మండలకేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీదావుల వీరప్రసాద్ యా దవ్ ఆలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్ జయ హై స్కూల్ ఉప్పు సత్యనారాయణ సోమలక్ష్మి జిల్లా కిరణ్ కుమార్ నవనీత చింతలచెరువు కామేశ్వరరావు మౌనిక పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లాత్ బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు క్లాత్ బ్యాగులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు జలగం రామచంద్రయ్య మాట్లాడుతూ క్లాత్ బ్యాగుల వల్ల లాభాలను ప్లాస్టిక్ బ్యాగుల వల్ల నష్టాలను వివరిస్తూ విద్యార్థిని విద్యార్థులకు తెలియపరిచి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ప్లాస్టిక్ వాడకం తగ్గించే విధంగా ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో మార్పు తెచ్చే విధంగా తయారు చేస్తారని భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామచంద్రన్ గౌడ్,సెక్రటరీ అయితే శ్రీనివాస్,ట్రెజరర్ లయన్ డాక్టర్ సురేష్ కుమార్, మరియు లయన్స్ క్లబ్ సభ్యులు కృష్ణకుమార్, వెంకటేశ్వర్లు,కృష్ణమాచారి పద్మా రెడ్డి, లక్ష్మణ్, సోమేశ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జగదీశ్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలి

- మోకాలమీద పెద్దగట్టు ఎక్కి ప్రత్యేక పూజలు నిర్వహించిన తిరుమలేష్

నవ తెలంగాణ-చివ్వెంల

2023 డిసెంబర్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట ఏమ్మెల్యేగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి మరోమారు గెలవాలని కోరుతూ పసునూరి ఉమతిరుమలేష్ గౌడ్ మోకాలమీద పెద్దగట్టు ఎక్కి ప్రత్యేక పూజలు నిర్వహించాడు. గురువారం స్థానిక లింగమంతుల స్వామి దేవస్థానం వద్ద మోకాళ్ల పై మెట్లు ఎక్కి పూజలు చేశాడు.ఈ సందర్భంగా గుట్ట చైర్మెన్‌కోడి సైదులు తిరుమలేష్‌ని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తండు మహేష్, పసునూరి మహేష్, పారెల్లి నాగరాజు, దొమ్మాటి మహేష్, పసునూరి శివ, గౌని శివ తదితరులు పాల్గొన్నారు.

'ఐలయ్యతోనే ఆలేరు అభివృద్ధి'



నవతెలంగాణ -ఆలేరు రూరల్

కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్యతోనే ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కోనేరాజు వెంకటేశ్వర రాజు అన్నారు. గురువారం మండలంలోని రాజానగరంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఐలయ్య అడుగుజాడల్లో నడిచి ఆలేరు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామానికి వాటర్ ఫిల్టర్ ఇచ్చిన ఘనత ఐలన్నకు ఉందన్నారు .ఈ కార్యక్రమంలో కర్రె అజయ్ ,ఉట్కూరి సురేష్ ,దడిగే అనిల్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని మండలంలోని పుట్టపాక ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు గురువారం కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ చరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల చదివే నిరుపేద విద్యార్థుల కోసమే కస్తూరి ఫౌండషన్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మహేష్, పిన్నింటి నరేందర్ రెడ్డి,నవీన్ రెడ్డి,వీరమళ్ల కార్తిక్,పాఠశాలల ప్రధానోపాధ్యా యులు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌కు ప్రభుత్వ విప్ సునీత వినతి



నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరుచ యాదగిరిగుట్ట మున్సిపాలిటీల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి గురువారం హైదరాబాద్ అసెంబ్లీ ఆవరణలో రాష్ట్ర పురపాలక సంఘం ఐటి శాఖ మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం అందజేశారు. చేపట్టాల్సిన అభివృద్ధి అంశాలను ప్రస్తావిస్తూ, వినతిలో పేర్కొన్నారు. మంత్రి కేటీఆర్ స్పందించినట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశం కోసం 2023-24 విద్యా సంవత్సరానికి గాను బడుగు బలహీన వర్గాల విద్యార్థులు విద్యను అభ్యసించేందుకుగాను దరఖాస్తులు చేసుకోవాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, జనరల్ గురుకుల విద్యాలయాల సంస్థ గురువారం' ప్రకటన విడుదల చేసింది. ఏప్రిల్ 23వ తేదీ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు పేర్కొన్నారు. అభ్యర్థులు తమ అర్హతలను పరిశీలించుకుని తేదీ 8 ఫిబ్రవరి నుండి మార్చి 2023 వరకు ఆన్‌లైన్‌లో వంద రూపాయల రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థుల ఎంపికకు పాత జిల్లా ఒక యూనియన్ గా పరిగణించనున్నట్టు తెలిపారు. మరింత సమాచారం కోసం హెల్ప్ లైన్ 1800 425 ఫోర్ ఫైవ్ సిక్స్ సెవెన్ ఎయిట్ ని లేదా ప్రోస్పెక్టస్ పేర్కొన్న సంబంధిత జిల్లా ప్రధాన ఆచార్యులను ఫోన్లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సంప్రదించాలని పేర్కొన్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుకున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.



చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలి

నవతెలంగాణ-మోత్కూర్

చేనేత సహకార వ్యవస్థను పటిష్టపర్చేందుకు చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం వెంటనే ఎన్నికలు నిర్వహించాలని చేనేత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో గురువారం చేనేత కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటంతో సాధించుకున్న చేనేత సహకార వ్యవస్థను ప్రభుత్వాలు నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని, చేనేత సహకార సంఘాల పదవీకాలం ముగిసి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం వెనుకాడుతుందన్నారు. సహకార సంఘాల్లో నామమాత్రపు పాలకవర్గాలు ఉండటంతో కార్మికులకు సంఘాలు పనికల్పించ లేని పరిస్థితిల్లో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా చేనేత సహకార వ్యవస్థను పటిష్టపర్చి వెంటనే సంఘాల ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో చేనేత నాయకులు చింతకింది సోమరాజు, జెల్ల వెంకటయ్య, వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్ల గణేష్, శాంతమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ వ్యవస్థను ప్రక్షాళన చేయాలి



నవతెలంగాణ- యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట మున్సిపల్ లోని అస్తవస్థ డ్రెయినేజీ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు కోరారు. గురువారం యాదగిరిగుట్టలో ఆ పార్టీ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో పాత గుట్ట రోడ్డు లోని అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయినేజీ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణం మేజర్ గ్రామపంచాయతీ నుండి మున్సిపల్‌గా మారిన తర్వాత పట్టణంలో మౌలిక సౌకర్యాలు మెరుగు అవుతాయనుకుంటే అడియాశలయ్యాయని అన్నారు. పట్టణంలో నూతనంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లకు డబ్బులు మంజూరు అయినట్లు ప్రకటనలు చేశారని ఆచరణలో మాత్రం శూన్యంగానే ఉందని తెలిపారు. అధికారులు ,ప్రభుత్వం స్పందించి డ్రెయినేజీ వ్యవస్థను విద్యుత్తులైట్లను ,ఇతర మౌలిక సదుపాయాలను ఆధునీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి నాయకులు కానుగంటి రామచందర్ ,బండ్రెడ్డి ఈశ్వర్ రెడ్డి ,కానుగంటి రాం భాయ్ తదితరులు పాల్గొన్నారు.



12న జిల్లా టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ - భువనగిరి

ఈ నెల12న ఆదివారం పట్టణ కేంద్రంలోని మథర్ థేరేస్సా స్కూల్లో జరగబోయే 10 వ తరగతి విద్యార్థుల జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను జయప్రదం చేయాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు, కార్యదర్శి ఈర్ల రాహుల్, చింతల శివ మాట్లాడుతూ అధ్యయనం- పోరాటం అనే నినాదాన్ని ముందు తీసుకుపోతు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అనునిత్యం పోరాడుతూనే విద్యార్థులు చదువుల్లో సైతం ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ నాయకులు నిలిగొండ సాయి,రమణ, అజయ్, శివ,అజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

భువనగిరి రూరల్ :రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మండల పరిధిలోని తాజ్ పూర్ పరిధిలోని సాయి లీల వెంచర్ వద్ద చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామానికి చెందిన మైలారం విగ్నేష్ (33) ప్రైవేటు ఉద్యోగుల పని చేస్తున్నాడు. తన స్నేహితుడు బింగి శివ సోదరుడు దశదినకర్మకు హాజరయ్యేందుకు ఈనెల 8వ తేదీన తాజ్ పూర్ వచ్చారు. దశదినకర్మానంతరం తిరిగి వెళుతుండగా మార్గమధ్యంలో తాజ్‌పూర్ అనంతారం గ్రామాల మధ్యలో సాయి లీల వెంచర్ మూలమలుపు వద్ద ఎఫ్ జెడ్ బైక్ ప్రమాదవశాత్తు వెంచర్ గోడను ఢీ కొట్టింది. దీంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద స్థలంలో చెట్లు ఉండటంతో అతనిని ఎవరు గుర్తుపట్టలేకపోయారు. గురువారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో స్థానిక ప్రజలు గమనించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వారు వచ్చి మైలారం విగ్నేష్ గుర్తించారు. అతని తండ్రి మైలారం స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి రూరల్ హెచ్ రాఘవేందర్ గౌడ్ తెలిపారు.

వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణకోసం హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

నవతెలంగాణ- ఆలేరురూరల్

రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో అఖిలపక్ష పార్టీలతో రౌండ్‌టేబుల్ సమావేశం ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ.ఎగ్బాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధి కొలనుపాక గ్రామంలోని సర్వే నెంబర్ 1646 , 1647 లోని వక్ఫ్ బోర్డ్ భూములను కబ్జా బారి నుండి రక్షించాలని కోరారు.

కొలనుపాక గ్రామంలో భూముల సంబంధించి హైకోర్టు తీర్పు వక్ఫ్ బోర్డుకు అనుకూలంగా వచ్చినప్పటికీ, హైకోర్టు తీర్పును అమలు చేయాల్సిన ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. . ఉన్నత అధికారులు ఇప్పటికైనా స్పందించి కొలనుపాక గ్రామంలోని దాదాపుగా 13 ఎకరాల 38 గంటల భూమిని కబ్జా కాకుండా కాపాడాలని డిమాండ్ చేశారు.



లేని పక్షంలో అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలను కలుపుకొని భూ రక్షణ ఉద్యమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తామని హెచ్చరించారు. టీఎన్జీవో భవన్లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ , సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెక్క వెంకటేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీలం వెంకటస్వామి ,మాజీ ఎంపీటీసీ ఎండీ జైనద్దీన్ , సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్, అఖిలపక్ష కో కన్వీనర్ ఎండి సలీం, ఆవాజ్ నాయకులు ఎండి సలీం , ఎండి ఇబ్రహీం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జూకంటి పౌలు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొల్లూరి రాజయ్య ,సీనియర్ పాత్రికేయులు ఎండి.కుర్షిద పాషా, వైఎస్సార్‌టీపి నాయకులు జానీ మియా, ఆలేరు మస్జీద్ కమిటీ అధ్యక్షులు ఎండి.అజ్మత్ , కమిటీ అధ్యక్షులు సయ్యద్ ,మజూర్ రైతు సంఘం నాయకులు ఘనగాని మల్లేష్, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, డీవైఎఫ్ఐ ఆలేరు పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్ , పాత్రికేయ మిత్రులు, ముస్లిం మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

గోదాంలోని ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్



నవ తెలంగాణ- భువనగిరి రూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లోని గోదాంలో ఈవీఎంలను గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. గోదాంలో పనిచేయని ఈవీఎంలను, ఒక బ్యాలెట్ యూనిట్ ను ఈసీఐఎల్ ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, హైదరాబాదుకు పంపించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టరు డి.శ్రీనివాసరెడ్డి, బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి బట్టు రామచంద్రయ్య, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ గిరిధర్, డిప్యూటీ తహశీలుదారు సురేశ్ కుమార్ లు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో యువతను మోసం చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్



నవతెలంగాణ-చౌటుప్పల్

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువతను పూర్తిగా విస్మరించాయని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్ అన్నారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో డీవైఎఫ్ఐ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 2023-24 బడ్జెట్‌లో 45,03,097 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం 2,90,396 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఇందులో పూర్తిగా యువతను విస్మరించిన బడ్జెట్ తప్ప యువతకు కోసం చేసిందేమీ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మాట కనీసం బడ్జెట్‌లో ఊసే లేకుండా పోయిందని విమర్శించారు. యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలు నెలకొల్పడం కోసం దృష్టిపెట్టినట్టుగా బడ్జెట్‌లో ఎక్కడా లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మాట కూడా విస్మరించిందన్నారు. యువత అభివృద్ధి కోసం 1117 కోట్లు మాత్రమే ప్రకటించడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువతను విస్మరించినట్టు ప్రతి బడ్జెట్‌లో కనిపిస్తుందన్నారు. మండలకార్యదర్శి పల్లె మధుకృష్ణ మాట్లాడారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రానున్న కాలంలో స్థానిక సమస్యలను గుర్తించి దఫాలుగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం మండల అధ్యక్షులు సామిడి నాగరాజురెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్, నత్తి నరేశ్, పల్లె అనిల్‌కుమార్, రొడ్డ మధు, బోయ పృథ్వీ, గంగాధర్, సంగిశెట్టి నాగరాజు పాల్గొన్నారు.

బస్సులు నడిపించేందుకు రోడ్డు పరిశీలన



నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

ఇబ్రహీంపట్నం నుంచి నారాయణపురం వరకు బండాలేమురు మీదుగా ఆర్టీసీ బస్సులు నడిపించేందుకు అధికారులు గురువారం రోడ్డు పరిశీలన చేశారు. ఈనెల 7 వ తేదీన బండలేమురు సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆర్టీసీ ఎండీ సజ్జన్నార్ ను కలిసి ఇబ్రహీంపట్నం నుంచి బండలేమురు మీదుగా నారాయణపూర్ వరకు ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఈ మార్గంలో బస్సు నడిపించేందుకు ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో ఎస్టీఐ సౌజన్య ఆధ్వర్యంలో అధికారులు రోడ్డు పరిశీలన చేశారు. ఇబ్రహీంపట్నం నుంచి మంచాల, ఆరుట్ల, చెన్నారెడ్డిగూడ, బండాలేమూర్ మీదుగా నారాయణ పూర్ వరకు బస్సులో వెళ్లి రోడ్డును పరిశీలించారు.బండలేమూర్ నుంచి పొర్లగడ్డగడ్డతండా వరకు ఉన్న రోడ్డు వర్షాల కారణంగా ధ్వంసమైంది. సుమారు రెండున్నర సంవత్సరాలుగా ఈ మార్గంలో నడిచే బస్సు రద్దయింది.దాంతో ఈ మార్గంలో ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ నేపథ్యంలో రోడ్డుకు సుమారు 24 లక్షల మేర నిధులు వెచ్చించి చిత్రమైన రోడ్డును బాగు చేయడం జరిగింది. రద్దయిన బస్సులు నడిపించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎండి సజ్జన్నార్‌ను కలిసి విన్నవించడం జరిగింది. అందులో భాగంగానే ఇబ్రహీంపట్నం ఆర్ టీ సి అధికారులు ఈ మార్గంలో రోడ్డును పరిశీలిం చారు. ఆర్టీసీ బస్సు నడిచేందుకు అనువుగా ఉండడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు.బస్సులు త్వరలోనే పునరుద్ధరించేందుకు అధికారులు సంసిద్ధం అవుతున్నారు. ఆర్టీసీ అధికారుల పరిశీలన సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు గ్రామస్తులు కలిసి నారాయణపురం వరకు రోడ్డు మార్గాన్ని పరిశీలన చేసి ఆయా తండాల్లో గిరిజనులతో మాట్లాడారు.. ఆర్టీసీ బస్సు తిరిగి ఈ మార్గంలో నడిపిస్తామనడంతో గిరిజన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.రంగారెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా సరిహద్దు గ్రామాల ప్రజలకు రవాణా వ్యవస్థ అందుబాటులోకి రానున్నదంతో ఆర్టీసీ అధికారులకు,ఆగిపోయిన బస్సును పునరుద్ధరించడం కోసం అవిరిరామంగ కృషి చేస్తున్న సీపీఎం నాయకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బండలేమూరు మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ,మాజి ఎంపీటీసీ వట్టి వెంకటేష్, సీపీఐ (ఎం) గ్రామ కార్యదర్శి జోగు శ్రీనివాస్, నాయకులు జోగు జగదీశ్వర్,మలం జంగయ్య, జోగు దర్శన్, జర్పుల కిషన్,కరంతొట్ శంకర్, బద్దుల రమేష్ , వలపు రంగయ్య, జారుపుల రవి, కొంకానీ అరవింద్, కెళ్లోత్ తండ గిరిజన నాయకుడు దుద్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ పాదయాత్రను జయప్రదం చేయండి



నవతెలంగాణ- ఆలేరు రూరల్

గ్రామపంచాయతీ కార్మికుల వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని కోరుతూ ఈనెల 12 నుండి 28 వరకు నిర్వహిస్తున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి పాండు అన్నారు.గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ఆలేరు మండలం గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం మొరిగాడి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాటా ్డుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి కార్మికులు పోరాడి సాధిస్తున్న 29 కార్మిక చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తెచ్చిందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడుల గ్రామ పంచాయతీ సిబ్బందికి కార్మిక చట్టాలు వర్తించకుండా కుట్ర పన్నిందన్నారు. రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నియోజకవర్గంలో జనగామ జిల్లా పాలకుర్తి నుండి ఈ నెల12 న పాదయాత్ర ప్రారంభమై ఈ నెల 28 నా ఇంద్రాపార్కులో బహిరంగసభ జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించకుండా ఎట్టి చాకిరి చేయించుకుంటున్నారని ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. పాదయాత్రలో కార్మికులందరూ కూడా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు బోడభాగ్య, సీఐటీయూ మండల కన్వీనర్ సంగీరాజు, గ్రామపంచాయతీ కార్మికులు నరసమ్మ ,సుగుణమ్మ ,సాయిలు ,సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

లారీ ఓనర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

లారీ ఓనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని కృషి చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఇసుక లారీ అసోసియేషన్ అధ్యక్షులు మంచి రెడ్డి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంటేరు మాధవరెడ్డి ఆధ్వర్యంలో గురువారం గొంగిడి నిలయంలో డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ లారీ యజమాన్యుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని రాష్ట్ర మంత్రి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, ప్రతాప్ రెడ్డి, సంతోష్ గౌడ్ , భగవంతు రెడ్డి, మహేష్ గౌడ్, అశోక్ యాదవ్, పత్తి వెంకటేష్, వి శ్రీనివాస్ రెడ్డి, జి మల్లారెడ్డి , ఎం తిరుపతిరెడ్డి , చందు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఉచిత హామీలు తప్ప అమలులో విఫలం



నవతెలంగాణ-గుండాల

సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇస్తే మన బతుకులు మారుతాయి అనుకున్నాం కానీ కేసీఆర్ ఉచిత హామీలు తప్ప అమలులో విఫలం అయ్యారని పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. నాలుగో రోజు హాత్ సే హాత్ జోడో యాత్ర బ్రాహ్మణపల్లి, సుద్దాల,బుర్జుబావి,అనంతారం గ్రామాల్లో కొనసాగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రైతులు,నిరుద్యోగులు ఏ ఒక్కరు సంతోషంగా లేరన్నారు.జూడో యాత్ర ద్వారా గడప గడపకు తిరిగి ధరణి పోర్టల్,రేషన్ కార్డ్,పెన్షన్ స్కీమ్,డబుల్ బెడ్ రూమ్,నిరుద్యోగ భృతి,ఏకకాలంలో రుణమాఫీ,నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదల లాంటి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అండెం సంజీవరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్,మాజీ ఎంపీపీ,జెడ్పీటీసీలు ద్యాప కృష్ణారెడ్డి,కోలుకొండ యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్,వైస్ చైర్మన్ పురుగుల యాదలక్ష్మి,సర్పంచ్ లు తుమ్మ డెన్నిస్ రెడ్డి,ఏలూరి రాంరెడ్డి,ఎంపీటీసీ కొర్న నరేష్ నాయకులు కుమ్మరికుంట్ల రాజారత్న,నూనెముంతల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ -రామన్నపేట

పచ్చిక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వివిధ దశల్లో నిరంతరంగా పోరాడిన తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమ ఫోరం నియోజకవర్గ ఇంచార్జ్ ఎస్ కే చాంద్, మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ లో ఈనెల 12న హైదరాబాదులోని సుందర విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డుని వెంటనే ఏర్పాటు చేసి, పదివేల కోట్ల బడ్జెట్ లో కేటాయించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో 20శాతం తెలంగాణ ఉద్యమకారులకు కేటాయించాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమ సీనియర్ నాయకులు సంగిశెట్టి సాయిబాబా, కేశవ దాసు సునీల్ కుమార్, కందుల నరసింహ, గుండ్లపల్లి బాలయ్య, షేక్ లతీఫ్, యం డి యాకూబ్, అరిగే బాలయ్య, లవణం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహిళల పురోగతికి, సాధికారికతకు సహకారమందించాలి



- కలెక్టర్ పమేలా సత్పతి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

మహిళల ఆర్థిక పురోగతి, సాధికారతకు సహకారం అందించాలని, జిల్లా యంత్రాంగం అన్ని విధాల సహాయపడుతుందని కలెక్టర్ పమేలా సత్పతి వుయ్ హబ్ ప్రతినిధి బృందాన్ని కోరారు.గురువారం కాన్ఫరెన్స్ హాలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఉమెన్ ఎంట్రపెన్యూర్స్ హబ్ వుయ్ హబ్ , సీఈఓ దీప్తి ఆధ్వర్యంలో నలుగురు సభ్యులు గల బృందం కలెక్టర్‌ను కలిసి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను వివరించారు. మహిళలు నిర్వహించే స్టార్టప్ లకు అన్ని రకాలుగా అండగా నిలబడడం, భాగస్వామ్యం కావడం, మెంటార్‌గా మార్గ నిర్దేశనం చేయడం, నిధులు సమకూర్చడం వంటి పనులతో మహిళా సాధికారతపై పనిచేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో మాట్లాడుతూ విద్యారంగంలో రాబోయే 3 సంవత్సరాలలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సృజనాత్మకతపరంగా విద్యా బోధనలో మార్పులు తేవడానికి, సమస్యలను అధిగమించడం, ఒకేషనల్ కోర్సులలో స్వయం ఉపాధికి కావలసిన సదుపాయాలు, శిక్షణ అందించాలని, మహిళా స్వయం సహాయక సంఘాలకు కావలసిన సహకారం అందించి, ఆర్థిక బలోపేతానికి, నైపుణ్యాన్ని మెరుగుపరచే విషయాలలో జిల్లా యంత్రాంగంతో కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి నారాయణరెడ్డి, సెక్టోరియల్ అధికారి అండాళు పాల్గొన్నారు.

సవేరాబార్‌ను తొలగించాలి

నవతెలంగాణ - భువనగిరి

సింగన్నగూడెం చౌరస్తాలో సవేరా బారును వెంటనేతీసివేయాలని ప్రమాదాలు జరగకుండా చూడాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సింగన్నగూడెం చౌరస్తాలో బైపాస్ వద్ద యువకుడు తోట కృష్ణ కార్మికుడు లారీ ఆక్సిడెంట్‌లో మరణించారన్నారు. సింగన్న గూడెం చౌరస్తా దగ్గర్లో సవేరా బార్ రెస్టారెంట్ తాగి బైపాస్ రోడ్డు లోకి రావడం వలన మరణాలు అధికంగా జరుగుతున్నయని తెలిపారు. సింగన్నగూడెంలో అండర్ పార్ట్ చేస్తామని ప్రజా ప్రతినిధులు హామీలు ఇస్తున్నారు గాని అమలు చేయడం జరగడం లేదన్నారు. సింగన్న గూడెం మరియు ఇందిరమ్మ కాలనీ రైతులు రోడ్డు దాటాలంటే ప్రాణం అరిచేతిలో చేతిలో పెట్టుకొని రోడ్డు దాటవలసి పరిస్థితి వస్తున్నది ఇప్పటికైనా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఆలోచించి అండర్ పాస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు చేయాలని పేర్కొన్నారు.

వైజాగ్ కాలనీని పర్యాటక ప్రాంతంగా గుర్తించాలి

అసెంబ్లీలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్



నవతెలంగాణ-దేవరకొండ

వైజాగ్ కాలనీని పర్యాటక ప్రాంతంగా గుర్తించి ఏ కో టూరిజం అభివృద్ధి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గురువారం అసెంబ్లీలో ప్రస్తావించారు. నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ నేరేడు గుమ్ము మండలం వైజాగ్ కాలనీ వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఏ కో టూరిజంను, ప్రయివేట్ వ్యక్తులకు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్వహించి వైజాగ్ కాలనీ పరిహావాక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఆయన అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని పర్వేదుల గ్రామంలో గురువారం టీపీసీసీ, డీసీసీ పిలుపు మేరకు కుందూరు జానారెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ నూతన కమిటీలు నియమించారు. ఈ కమిటీలు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరి, మాజీ ఎంపీపీ రమావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం పల్లి వినయ్‌రెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, డైరెక్టర్ చీనా సమక్షంలో గురువారం కమిటీని నియమించారు. నూతన గ్రామకమిటీ అధ్యక్షునిగా నీలకంఠ శ్రీరాములు, వర్కింగ్ అధ్యక్షునిగా కల్లూరి శశి పాల్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ఇంద్రకంటి వెంకటయ్య, సలహాదారులుగా దండ కాశిరాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా భూతరాజు భిక్షం, చిలకల రాము, దండ లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దేవాసాని శశిపాల్‌రెడ్డి ఎంపికయ్యారు.

హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని గేమ్యా నాయక్ తండాలో గురువారం హైమాస్ట్ లైట్లను ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి ప్రారంభించారు. ఈయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్, తిరుమలగిరి(సాగర్)మండల ఎంపీపీ భగవాన్‌నాయక్, పెద్దవూర ఎంపీపీ చెన్ను సుందర్ రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, పెద్దవూర ఎంపీటీసీ కృష్ణారావు, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,కేకే తండా సర్పంచ్ శంకర్ నాయక్, గేమ్యా నాయక్ తండా సర్పంచ్ నరేష్ నాయక్,చింతపల్లి సర్పంచ్ సుంకిరెడ్డి సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు పరీక్షలు

నవతెలంగాణ-పెద్దవూర

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి మండలంలోని అన్ని గ్రామాల్లో కంటి పరీక్షలు కొనసాగుతున్నాయి. శిబిరాల వద్దకు వెళ్లి ప్రజలు కళ్ల పరీక్షలు చేయించుకుంటున్నారు. గురువారం తుంగతుర్తి, చింతపల్లి ఎనేమీది గూడెం గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ శిబిరాలను పెద్దవూర వైద్యాధికారి డాక్టర్ నగేష్ పరిశీలించారు. గ్రామంలో ఇప్పటి వరకు 1,003 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటస్వామి, సిబ్బంది ప్రమీల, స్టెల్లా, లక్ష్మి, కవిత, విజయ లక్ష్మి, ఆశ తదితరులు పాల్గొన్నారు.

బంజారాల సమస్యల పరిష్కారం కోసం కృషి

ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచందర్ నాయక్

నవతెలంగాణ-నల్లగొండ



రాష్ట్రవ్యాప్తంగా బంజారాల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ట్రైకార్ చైర్మెన్ ఇస్లావత్ రామచందర్ నాయక్ అన్నారు. గురువారం నల్లగొండలో సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ బాబురావు నాయక్‌తో కలిసి ప్రకటించారు. సంగం జిల్లా నూతన అధ్యక్షులుగా ఆంగోతు ప్రవీణ్ నాయక్, ప్రధాన కార్యదర్శులుగా బిక్కు నాయక్, రవి నాయక్, శ్రీహరి నాయక్, ఉపాధ్యక్షులుగా గోపాల్ సింగ్ రవి నాయక్, భాషా నాయక్, శ్రీను నాయక్, రాజా నాయక్, చంద్రమౌళి, మాన్కీబాయితో పాటు జిల్లా న్యాయ విభాగం అడ్వైజర్‌గా బద్రునాయక్, కార్యదర్శులను, కార్యనిర్వాహక కార్యదర్శులు, సహాయ కార్యదర్శిగా రామావత్ రవి నాయక్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాలు అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి వచ్చే విధంగా సంఘమా ఆధ్వర్యంలో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలాజీ నాయక్, సైదా నాయక్, నారాయణ నాయక్, జగ్రు బావోజీ, విజయకుమార్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకుల పాఠశాలను తరలించొద్దు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో ఉన్న గురుకుల పాఠశాలను నల్లగొండకు తరలించవద్దని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ డిమాండ్ చేశారు. గురువారం మైనార్టీ కళాశాల ముందు విద్యార్థుల తల్లిదండ్రులతో ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో నకిరేకల్ కేంద్రం నుండి తరలించడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. గురుకులాన్ని తరలించకుండా కొత్త భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, దైద స్వప్న, నాయకులు ముద్దం విజయ్, చెనగోని రాజశేఖర్ గౌడ్, నర్సింగ్ మహేష్‌గౌడ్, వంటెపాక సతీష్, చెరుపల్లి సైదులు, వంటెపాక నక్షత్, పశుపతి, రఘుపతి, సాయి, పందిరి సతీష్, వెంకటేష్, దైద సురేష్, నాగరాజు, మహేష్, మధు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలను హరించే ఫార్మా కంపెనీలను అడ్డుకుందాం..

- వ్యవసాయ పంటల పై విషం చిమ్మే ఫార్మా కంపెనీలను పల్లెల్లోకి రానివ్వదు
- అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఫార్మా కంపెనీ నిర్మాణ పనులను అడ్డుకునేందుకు మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలంతా మరో పోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు .గురువారం స్థానిక మండల పరిషత్ ఆవరణలో కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు అధ్యక్షతన నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలకు గత ఏళ్ల తరబడి నుండి ఫ్లోరోసిస్ సమస్యతో పాటు ఫార్మా కంపెనీలు వెదజల్లే విడుద రసాయనాలతో అనారోగ్యానికి దారి తీసే ఫార్మా కంపెనీలను పల్లెల్లో ఏర్పాటు చేస్తే వ్యవసాయ పంటలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని, ఫార్మా కంపెనీలను అడ్డుకునే బాధ్యత ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులతో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకుల పై బాధ్యత ఉందన్నారు. మండలానికి పై భాగంలో ఉన్న కిష్టాపురంలో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయడం మూలంగా ఇప్పర్తి, కోతులారం, గుజ్జ, పలివెల, చీకటి మామిడి, ఎల్గలగూడెం, రావిగూడెం, జక్కల వారి గూడెం, మునుగోడు, దుబ్బకాల్వ , కొరటికల్లు, తాళ్ల వెళ్ళాముల, కచలాపురం, ఊకోండి, సింగారం, పులిపాల్పుల, కల్వలపల్లి, గూడపూర్ గ్రామాల్లో త్రాగునీటి వసతులు పూర్తిగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీ అనుమతులు రద్దయేంతవరకు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు . అనంతరం ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ మాట్లాడుతూ ఫార్మా కంపెనీ ఏర్పాటుతో మునుగోడు మండలం కాలుష్య కోరల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని పార్టీలకతీతంగా అడ్డుకునేందుకు సిద్ధం కావాలని కోరారు ఈనెల 16న మునుగోడు మండల కేంద్రంలో చేపట్టనున్న ఫార్మా కంపెనీ వ్యతిరేక ధర్నాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్య, సీపీఐ(ఎం) నాయకులు చాపల మారయ్య, కాంగ్రెస్ నాయకులు అంజయ్య , బీజేపీ నాయకులు తాటికొండ సైదులు, సర్పంచులు మిర్యాల వెంకన్న, గుర్రం సత్యం , జక్కలి శ్రీను , గుర్రాల పరమేష్ ,జాల వెంకన్న , ఎంపిటిసిలు బొలుగురి లింగయ్య, ఈద నిర్మల శరత్ బాబు, పోలగోని విజయలక్ష్మి సైదులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురజా రామచంద్రం, యాదవ రెడ్డి , రామచంద్రం, యాదయ్య,సత్యనారాయణ, పుల్కరం సైదులు, టి వెంకటేశ్వర్లు, చాపల శ్రీను, కైలాస్, ఆనగంటి కృష్ణ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఆధ్వర్యంలో శ్రీమంతాలు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం కొట్టాల గ్రామంలో గురువారం అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ పద్మ హాజరై మాట్లాడారు. గర్భిణీ పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల ప్రత్యేక జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రజిత, ఆశ వర్కర్ దుర్గమ్మ, బాలింతలు, గర్భిణిలు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి దిగ్బంధాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఫిబ్రవరి 13న హైదరాబాద్-విజయవాడ రహదారిని దిగ్బంధాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి శంకర్ మాదిగ, బకరం శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం చిట్యాల మండల కేంద్రంలోని చౌరస్తాలో రహదారి దిగ్బందం వాల్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏరసాని గోపాల్, నోముల పురుషోత్తం, బొజ్జ చిన్న ముదిగొండ వెంకటేశ్వర్లు, ఎరసాని సోమయ్య, పెరిక లింగస్వామి, పోకల అశోక్, పోకల యేసు తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ స్థల పరిశీలన

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం నాలుగు, ఐదు, ఆరు వార్డుల్లో నూతనంగా నిర్మించబోయే ఓపెన్ డ్రెయినేజీ పనులకు స్థలంను గురువారం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మెన్ మెండే సైదులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య , జడల చిన్న మల్లయ్య, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, జిట్ట బొందయ్య తదితరులు ఉన్నారు.

బజాజ్ ఫైనాన్స్ వేధింపులు అరికట్టాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలో బజాజ్ ఫైనాన్స్ వేధింపులు అరికట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ బజాజ్ ఫైనాన్స్ వాళ్ళు విచ్చలవిడిగా లోన్ల పేరుతో అమాయక ప్రజల్ని నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఈఎంఐ పేమెంట్ చేయించుకుని మరల పైసలు కట్టాలని ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఫ్రిడ్జ్‌లు, టీవీలు, ఏసీలు, బైకులు, వాషింగ్ మిషన్లు రకరకాల పేరిట లోన్లు ఇచ్చి చెక్కులుగాని, మీ ఎకౌంటు నెంబర్లు తీసుకొని ప్రతినెల ఈఎంఐల ద్వారా తీసుకుంటారని, ఒక్క, రెండు రోజులు లేట్ అయితే 2000 రూపాయలకు 530 రూపాయలు లేట్ పెనాల్టని అదనంగా వసూలు చేస్తున్నారని చెప్పారు. ఒక్క రోజుకు 500 రూపాయలు పెనాల్టీ ఏమిటని కస్టమర్ అడిగితే నీది చెక్కు బోన్ అయిందని అపరాధ రుసుము కట్టాలని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఇచ్చేటప్పుడు జీరో ఫైనాన్స్ మీద మీకు ఇస్తున్నామని చెప్పి లోన్ తీసుకున్నాక అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బ్యాంకు ఎకౌంటు ద్వారా కస్టమర్‌కు సంబంధం లేకుండా నేరుగా డ్రా చేసుకుంటున్నారని చెప్పారు. సెల్ ఫోన్లో ఎస్ఎంఎస్‌ల ద్వారా నీవు అపరాధ రుసుము చెల్లించాలని లేనిపక్షంలో మీద చర్య తీసుకుంటామని కస్టమర్లను అనేక విధాలుగా బెదిరిస్తున్నారన్నారు. బజాజ్ ఫైనాన్స్ ప్రభుత్వానికి సంబంధం లేకుండా పేద ప్రజలను మోసం చేస్తూ లక్షల కోట్లు గడిస్తున్నాదని, వీటన్నిటిమీద అవసరమనుకుంటే కస్టమర్లను సమీకరణ చేసి బజాజ్ ఫైనాన్స్ వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

టీబీ వ్యాధి పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం శివన్న గూడ గ్రామంలో గురువారం సర్పంచ్ సబిత యాదగిరి రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ సి ఎఫ్ క్యాంప్ ఆధ్వర్యంలో ఎన్ టి ఈ పి అధికారి ప్రేమ్ కుమార్ టీబీ వ్యాధిపై అవగాహన నిర్వహించి, వ్యాధినిరోధక చర్యలు, వ్యాధికి చికిత్స తగు విషయాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య, ఆరోగ్య కార్యకర్త లక్ష్మి, ఆశా కార్యకర్తలు దుర్గా, శోభ, సుజాత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో భార్య మృతి, భర్తకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



రోడ్డు ప్రమాదంలో భార్య మృతి చెందగా, భర్త తీవ్రంగా గాయపడిన సంఘటన నాగార్జునసాగర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైలపల్లి కాంచన (25) మల్లికార్జున (28) వృత్తి రీత్యా దంపతులు రోజులాగే హిల్ కాలనీ నుండి డయ్యాలగండి వద్ద గల రిజర్వాయర్‌లో చేపలు పట్టడానికి వెళ్తున్నారు.ఈ క్రమంలో హిల్ కాలనీలోని నాట్కో క్వాటర్స్ వద్దకు రాగానే హైదరాబాద్ నుండి కారంపూడి వెళ్తున్న టీఎస్.08.ఎఫ్ఆర్.1864 నెంబర్ గల కారు వేగంగా డీ కొట్టడంతో భార్య కాంచన అక్కడిక్కడే మృతి చెందింది. భర్త మల్లికార్జునకు తీవ్రగాయాలయ్యాయి. గాయాలపాలైన అతనిని స్థానికులు వెంటనే కమలా నెహ్రూ దవాఖానకు తరలించారు. డాక్టర్ల సూచన మేరకు అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం నల్గొండ దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తపాల బీమా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవూర

తపాలా బీమా సౌకర్యాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ఇండియా పోస్టు పేమెంట్స్ బ్యాంక్ మేనేజర్ లక్ష్మీపతి కాంత్ అన్నారు. గురువారం మండలంలోని తుంగతుర్తి గ్రామంలో ఇస్రము నగేష్ తల్లి అంజమ్మ ప్రమాదవ శాత్తు కాలువలో పడి మృతి చెందారు. మృతురాలు పోస్టాఫీస్ 399 రూపాయల ప్రమాదభీమా పథకంలో చేరింది. ఆమె మృతి చెందడంతో నామిని ఆమె కుమారుడు నగేష్‌కు 10 లక్షల ప్రమాదం బీమా చెక్కును అందజేసి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడారు. తపాలా కార్యాయలయాల్లో సీనియన్ నెటిజన్, నెలసరి వడ్డీ, పబ్లిక్ ప్రావిడెంట్ ఖాతాలు తెరిచే వెసులుబాటు ఉన్నదని, బీమా సౌకర్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ బ్రాంచి మేనేజర్ మదన్ మోహన్, దేవరకొండ సబ్ డివిజన్ మేనేజర్ అశోక్, తుంగతుర్తి పోస్టుమాన్ శ్రావణ్, గ్రామ ప్రజలు, తపాల సిబ్బంది పాల్గొన్నారు.

రైతు ఎడ్లను ఎత్తుకెళ్లిన దుండగులు

- వెతికి పట్టుకున్న రైతులు
- పారిపోయిన దుండగులు



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

రైతు ఎడ్లను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకుపోయిన సంఘటన బుధవారం రాత్రి కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన బాధిత రైతు బొడ్డుపల్లి లాలయ్య తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే తన రెండు జోడెడ్లను వ్యవసాయ పొలం వద్ద కట్టేసి సాయంత్రం సమయంలో ఇంటికి వచ్చి భోజనం చేసి తిరిగి మిర్చి తోటకు నీళ్లు కట్టేందుకు రాత్రి 11 గంటలకు పొలం వద్దకు వెళ్లగా ఎడ్లు లేకపోవడంతో ఎంత వెతికినా ఎడ్లు కనిపించకపోవడంతో దుండగులు ఎడ్ల తాళ్లను కోసి ఎడ్లను ఎత్తుకెళ్లినట్లు ఆనవాళ్లను గుర్తించారు. వెంటనే చుట్టుపక్కల రైతులకు సమాచారం ఇచ్చి ఊర్లోకి వచ్చి 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చి ద్విచక్ర వాహనాల పైన చుట్టుపక్కల రహదారుల వెంట గ్రామాల వెంట తిరుగుతుండగా పగుడిపల్లి గ్రామ సమీప ఎడ్లను తోలుకెళు న్నట్టు దుండగులు కనిపించడంతో రైతులు వెంటపడగా గమనించిన దుండగులు ఎడ్లను వదిలి పారిపోయారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి దుండగులు ఎత్తుకెళ్లిన ఎడ్లను రైతుకు అప్పచెప్పి వివరాలు అడిగి తెలుసుకొని రైతులు తమ ఎడ్లను పొలాల వద్ద కట్టేయకుండా ఇంటి వద్దనే జాగ్రత్తగా కట్టేసుకోవాలని రైతులకు సూచించారు.

మానవత్వం చాటుకున్న మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ పట్టణంలో విహహ శుభకార్యాలకు అటుగా వెళ్తున్న మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి ప్రమాదశాత్తు కింద పడటం చూశారు. వెంటనే తన కారును ఆపి హుటా హుటిన దగ్గరికి వెళ్లి గాయపడ్డ వ్యక్తికి తీవ్రమైన రక్త స్రావం జరుగుతుండడంతో 108 అంబులెన్స్‌కి కాల్ చేసి జిల్లా ఆస్పత్రి వైద్యులకు ఫోన్ చేసి మాట్లాడి అత్యవసర చికిత్స అందించాలని సూచించారు. అంబులెన్స్ రావటానికి ముందే వెంటనే అటుగా వెళ్తున్న ఆటోలో గాయపడిన వ్యక్తిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

నకిరేకల్‌లో జోరుగా హాత్ సే హాత్ జోడో యాత్ర

నవతెలంగాణ-నకిరేకల్



హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా గురువారం పట్టణంలోని తాటికల్ రోడ్డు, తిప్పర్తి రోడ్డు, 17 వ వార్డు, ఎస్సీ కాలనిలో కొనసాగింది. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ వివిధ వర్గాల ప్రజలను, నాయిబ్రాహ్మణులను, బట్టలు ఇస్త్రీ చేసే శ్రమ జీవులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు ఇతర పథకాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులను మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించని అసమర్థత ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, దైద స్వప్న, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం విజయ్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్‌గౌడ్, వంటెపాక సతీష్, చెరుపల్లి సైదులు, వంటెపాక నక్షత్, పశుపతి, రఘుపతి, సాయి, పందిరి సతీష్, వెంకటేష్ పాల్గొన్నారు.

జాబ్ మేళ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీలోని కనకదుర్గ సెంటర్‌లో ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉద్యోగ జాబ్ మేళా గోడపత్రికను బీఆర్ఎస్ చిట్యాల మండల మాజీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మెన్ కాటం వెంకటేశం ఆవిష్కరించి మాట్లాడారు. ఏడవ తరగతి నుండి పీజీ వరకు చదువుకున్న ప్రతి ఒక్కరూ స్కానర్ ద్వారా మీరు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అక్కడనే మీ అర్హతను ను బట్టి అపాయింట్ పత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బట్టు ఐలేష్, మాజీ ఎంపీటీసీ ఏదుల పూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, తాండూరు చంద్రం, గోపగోని నరసింహ ,గోలి గణేష్, నూతి సైదులు ప్రతాపరెడ్డి ,కొల్లోజి శ్రీనివాస్, నవీన్, సల్ల రాజు, నూనె శ్రీకాంత్, తెలుసూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

జోడో యాత్ర విజయవంతం చేయండి

నవతెలంగాణ- ఆలేరు టౌన్

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేస్తున్న హత్ సే హత్ అభినయాన్ జొడో యాత్రకు మద్దతుగా చేపట్టనున్న పాదయాత్రను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆలేరు నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్లూరి రామచంద్రరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరు నియోజకవర్గం నుండి ప్రారంభిస్తున్నామని,కాంగ్రెస్ కార్యకర్తలు, కల్లూరి అభిమానులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్ ఎంపీటీసీలు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గంలోని కట్టంగూర్, నకిరేకల్ మండలాలకు చెందిన కాంగ్రెస్ ఎంపీటీసీలు గురువారం సాయంత్రం హైదరాబాదులో విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో ఈదులూరు ఎంపీటీసీ తవిడబోయిన భవాని, చందుపట్ల ఎంపీటీసీ ఈమాడపాక లక్ష్మీ వెంకన్న, చందంపల్లి ఎంపిటిసి బోయిల కిషోర్, నోముల గ్రామ కాంగ్రెస్ నాయకులు కణుకుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు చేరిన వారిలో ఉన్నారు.

నేటి చిత్రం.. దుమ్మురేపుతున్నారు..



రహదారులను మెరుగుపరిచేందుకు అత్యాధునిక పద్ధతులు ఉపయోగిస్తున్న తరుణంలో క్యూబ్ సంస్థ రోడ్డు పనులను మెరుగుపరిచే క్రమంలో అవగాహన లోపంతో గాలి యంత్రాన్ని ఉపయోగించి రోడ్డుపై ఉన్న మట్టిని తొలగిస్తున్నారు. కానీ ఆ మట్టి వల్ల లేచే దుమ్ముతో రోడ్డు వెంబడి వెళ్లే వాహనదారులకు, పాదచారులకు, రోడ్డు పక్కన ఉన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పక్కనే ఉన్న హోటల్ తినుబండారాల్లో రోడ్డుపై ఉన్న దుమ్ముపడి అనారోగ్యాలకు కారణమవుతున్నారు. నీటిని చల్లి దుమ్ము లేవకుండా మట్టిని తొలగించాలని అవగాహన లేకపోవడాన్ని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడమే ఈ నిర్లక్ష్యానికి కారణమని వ్యాపారస్తులు వాపోతున్నారు.

ఎండీ. సాదత్ అలీ, నవతెలంగాణ నార్కట్‌పల్లి

'మునుగోడు ప్రజలను మోసం చేసిన కేటీఆర్'

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు ఉప ఎన్నికల సమయంలో మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాల లాగా అన్ని రంగాలలో అభివృద్ధి చేసి నెంబర్ వన్ నియోజవర్గంగా అభివృద్ధి చేస్తానని మాట తప్పిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేసి మునుగోడు నియోజకవర్గ ప్రజలకు బే షరతుగా క్షమాపణ చెప్పాలని బీజేపీ మునుగోడు నియోజకవర్గం యువజన నాయకులు బోయ సురేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలో గెలవడానికి మాయమాటలు చెప్పి మునుగోడు నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన మంత్రి కేటీఆర్ తో పాటు నియోజకవర్గంలో వివిధ మండలాలలో ఇన్చార్జిలుగా పనిచేసిన మంత్రుల దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తామని హెచ్చరించారు.

కరెంట్ కోతలతో రైతుల ఇబ్బందులు

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-చందంపేట

ఉమ్మడి నేరేడు గొమ్ము మండలంలోని వివిధ గ్రామాలలో కరెంటు కోతతో మూడు రోజులుగా కరెంట్ లేకపోవడంతో నాన్న ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలం సంబంధించిన డీఈలను, ఏఈ సంప్రదించిన గుర్రపు తండా సర్పంచ్ సుభాష్ నాయక్ అవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ చేతికొచ్చిన పంట వరి, వేరుశనగ పల్లి ఎండిపోయి రైతులు ఇబ్బంది పడుతుంటే పట్టించుకునే నాధుడే కరువేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు పట్టించుకోని మా పంట పొలాలను కాపాడాల్సిందిగా రైతులు కోరారు. ఇదిలా ఉండగా రైతాంగం రాత్రింబగలు పనిచేసే పొట్ట గూటి కోసం అనేక విధాలుగా కష్టం చేసుకుని జీవిస్తుంటే కరెంటు కోతకు మా కడుపు నింపే పాడి పంటలను ఎండిపోయి నాన్న ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు, నాయకులు పట్టించుకుని మా పంట పొలాలు కాపాడి మా జీవితాలను కూడా కాపాడాలని కోరుతున్నారు.

మైనర్‌లకు వాహనాలు ఇస్తే సీజ్

వన్ టౌన్ సీఐ రౌతు గోపి

నవతెలంగాణ-నల్లగొండ

మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని, అలా ఇస్తే హవానాలను వెంటనే సీజ్ చేస్తామని వన్‌టౌన్ సీఐ రౌతు గోపి హెచ్చరించారు. గురువారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు 40 నంబర్ ప్లేట్ లేని, మైనర్ డ్రైవింగ్ వాహనాలు, 3 ఆటోలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తప్పనిసరిగా అన్ని వాహనాలకు డాక్యుమెంట్స్, నెంబర్ ప్లేట్లు వేసుకోవాలని సూచించారు. ఉజ్వలమైన భవిష్యత్తు కలిగిన యువకులు గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారవద్దని సూచించారు. విద్యార్థులు, యువకుల తల్లిదండ్రులు సైతం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ తమ పిల్లల కదలికలు, స్నేహాల పట్ల అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షించాలని చెప్పారు. గంజాయి విషయంలో నిరంతర నిఘాతో పాటు తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత చెడుదోవ పట్టకుండా, చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా చూడాల్సిన బాధ్యత వారి తల్లిదండ్రుల పైన ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు వెంకటరెడ్డి, లక్ష్మి నరసయ్య, సందీప్‌రెడ్డి, లచ్చిరెడ్డి, ఏఎస్ఐ ఎంఎం.రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీని వెంటనే అమలు చేయాలని ధర్నా

నవతెలంగాణ - రాజాపేట

రైతులకు రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం ,మండల అసిస్టెంట్ సెక్రటరీ ఇంజ హేమలత, , దొంతిసారం లక్ష్మీపతి, మంగ ఐలయ్య, కొత్త చంద్రకళ, ముక్క శ్రీశైలం ,జంగం ఆంజనేయులు ,బొద్దుల ఆదినారాయణ, బొద్దుల చక్రపాణి ,తదితరులు పాల్గొన్నారు.

జన్యు మార్పిడి ఆహార పంటలను నిలువరించాలి

నవతెలంగాణ-నకిరేకల్

జన్యు మార్పిడి ఆహార పంటలను నిలువరించాలని కోరుతూ నకిరేకల్ పట్టణంలో పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో చర్చ గోష్టి నిర్వహించారు ఈ సందర్భంగా నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ జె వి వి రాష్ట్ర కమిటీ సభ్యులు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి కరపత్రాన్ని ఆవిష్కరించారు. జన్యు మార్పిడి ఆహార పంటలు ప్రమాదాలు అనే అంశంపై ఉద్యాన శాఖ క్లస్టర్ అధికారి రావుల విద్యాసాగర్ వివరించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ వేదిక అధ్యక్షులు బిజినేపల్లి శ్రీనివాసరావు, జెవివి ప్రతినిధులు ఆర్ రఘు, వంటపాక నగేష్, పి దామోదర్, కె కోకిల, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఐలయ్య పాదయాత్రకు సంఘీభావం

నవతెలంగాణ -ఆలేరు రూరల్.

టీపీసీసీ ప్రధాన రాష్ట్ర కార్యదర్శి బీర్ల ఐలయ్య చేస్తున్న పాదయాత్రకు సంఘీభావంగా గురువారం ఆ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వరరాజు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్, పార్టీ నాయకులు గాజుల దశరథ ,బంద్రు జాంగిర్ ,ఉట్కూరు సురేష్ ,కాంతి నాగరాజు. అందే అఖిల్ మహేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి నివాళులర్పించిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని అనంతారం మండల పరిధిలోని గుండెపుడి గ్రామంలో మృతి చెందిన ఇరువురు బీఆర్ఎస్ కార్యకర్తలకు గురువారం మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్. అనంతారం గ్రామానికి చెందిన కారుపో తుల యాదగిరి తండ్రి సత్తయ్య మరియు గుండెపురి గ్రామానికి చెందిన పాలకుర్తి లింగయ్య దశదినకర్మలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ - అడ్డగూడూరు

రైతులను ఆదుకోవాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ ధశరథనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెడిపెల్లి రవిందర్, సీపీఐ మండల కార్యదర్శి చేడే బిక్షమయ్య, బొడ్డుగూడెం గ్రామశాఖ కార్యదర్శి సోలిపురం నాగిరెడ్డి, రైతు సంఘం ఉపాధ్యక్షుడు చీమల వెంకట్రాములు ,మండల యువజన సంఘం అధ్యక్షుడు బెల్లి శ్రీకాంత్, రైతు సంఘం సభ్యులు బొనుగ సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండలంలోని మొగిలిపాక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన జడిగే బాలమ్మ గారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం చేసిన మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన చైర్మెన్ ముద్దసాని కిరణ్ రెడ్డి . ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు భిక్షపతి,సింగిల్ విండో వైస్ చైర్మెన్ జడిగే భిక్షపతి, జడిగే సత్యరాములు, విష్ణుచారి పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో సురభి పాల కేంద్రంలో సభ్యుడిగా ఉన్నటువంటి పారుపల్లి మోహన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా అతని కుటుంబానికి నార్మల్ మదర్ డెయిరీ నుంచి రూ.5000 మంజూరు కావడంతో చైర్మెన్ గడ్డం నాగరాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు మామిడాల సోమయ్య,, మలగా సాయిలు, చాడ రాజు, చుక్కల బాలయ్య, బైరి నాగేష్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డికి మతి భ్రమించింది

మోత్కుపల్లి ప్రవీణ్

నవతెలంగాణ -రాజాపేట

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు మోతుపల్లి ప్రవీణ్, రామిండ్ల నరేందర్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రగతి భవన్ గేట్లను బద్దలు కొట్టాలని చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. నక్సలైట్లను చర్చలకు పిలిచి కాల్చి చంపిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని దుయ్యబట్టారు. సీఎం కేసీఆర్ , బీఆర్ఎస్ పార్టీ జోలికి వస్తే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను తిరగనియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోత్కుపల్లి నవీన్, స్వామి, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.